# ప్రజా తపన

prajathapana.com

News that matters

సంపుటి :01  సంచిక: 7  ఆదివారం 12 ఫిబ్రవరి 2023  మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో  పేజీలు :08  ధర :05/-




విజయం వరించిందని విర్రవీగకు,ఓటమి ఎదురైంది అని నిరాశచెందకు. విజయమే అంతమూకాదు ఓటమి తుది మెట్టూకాదు

స్వామి వివేకానంద

# ఇక్కడ దోస్తీ- అక్కడ కుస్తీ





**అగర్తల:**
త్రిపుర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్-సీపీఎం పొత్తుపై ప్రధాని మోదీ విమర్శలు గుప్పించారు. కేరళలో ఆ రెండు పార్టీలు కుస్తీ పడుతూ.. ఇక్కడ మాత్రం 'దోస్తీ' చేస్తున్నాయని విమర్శించారు. విపక్షాలకు సహకరించేందుకు కొన్ని కొత్త పార్టీలు పుట్టుకొచ్చాయని తిప్రా మోతాను ఉద్దేశించి అన్నారు. 60 స్థానాలకు ఈ నెల 16న పోలింగ్ జరగనున్న త్రిపురలో ప్రధాని మోదీ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రెండు వేర్వేరు బహిరంగ సభల్లో పాల్గొన్న ఆయన.. విపక్షాలపై



విరుచుకుపడ్డారు.గతంలో త్రిపురను ఏళ్ల పాటు పాలించిన రెండు పార్టీలూ 'చందా' కోసం చేతులు కలిపాయని మోదీ విమర్శించారు. కేరళలో కుస్తీ పడుతున్న కాంగ్రెస్, సీపీఎం.. త్రిపురలో మాత్రం కలిసి పోటీ చేస్తున్నాయన్నారు. ఓట్లను చీల్చాలన్నదే విపక్షాల ఎత్తుగడ అని, అందుకు కొన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయని తిప్రామోతానుద్దేశించి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, వామపక్ష ప్రభుత్వాలు ఆదివాసీల మధ్య చీలికను తీసుకొస్తే.. ఆ సమస్యను భాజపా సర్కారు పరిష్కరించిందన్నారు.

గిరిజనుల అభివృద్ధి కోసం దేశవ్యాప్తంగా భాజపా కృషి చేస్తోందని మోదీ అన్నారు. బడ్జెట్‌లో గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రూ.1లక్ష కోట్లు కేటాయించిందని గుర్తుచేశారు. కొవిడ్ సమయంలో వామపక్ష ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రంలో (కేరళనుద్దేశించి) కొవిడ్ కారణంగా ప్రజలు మరణిస్తే.. త్రిపురలో మాత్రం భాజపా సర్కారు ఇక్కడి ప్రజల్ని కాపాడిందన్నారు. అభివృద్ధి కోసం 'డబుల్ ఇంజిన్ సర్కారు'ను ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కాంగ్రెస్-సీపీఎంను 'రెండు వైపుల పదును కలిగిన కత్తి'తో పోల్చారు. ఆ సర్కారు వస్తే పథకాలన్నీ పోతాయని చెప్పారు. పేదలను పేదలుగానే ఉంచాలనే ఆ పార్టీలు కోరుకుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రజల అభివృద్ధి కోరుకునేది భాజపా సర్కారు మాత్రమేనని అన్నారు.

# ఉగ్రవాదానికి చోటు లేదు

**హైదరాబాద్ :**

హైదరాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడమిలో 74 ఆర్ఆర్ ఐపీఎస్ బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్‌లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు .స్వాతంత్ర్యానంతరం అఖిల భారత సర్వీసులను ప్రారంభించిన సమయంలో దేశ తొలి హోంమంత్రి సర్దార్ పటేల్ ఫెడరల్ రాజ్యాంగం కింద దేశాన్ని

(మిగతా 2లో)



# ఏపీలో 5 కొత్త మెడికల్ కళాశాలలు

**విజయవాడ :**

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలోనే 5 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఆయా కళాశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి విడదల రజిని ఆదేశించారు. రాజమహేంద్రవరం, నంద్యాల, ఏలూరు, విజయనగరం, మచిలీపట్నంలోని వైద్య కళాశాలల నిర్మాణంలో జాతీయ వైద్య మండలి తనిఖీ బృందం

(మిగతా 2లో)



# 22 వేలకు పైగా చేరిన టర్కి భూకంప మృతుల సంఖ్య

**గత 84 ఏళ్ల కాలంలో చోటుచేసుకున్న అతిపెద్ద భూకంపం ఇదే**

**టర్కి:**

టర్కి , సిరియా ప్రాంతాల్లో వరుస భూకంపాలు రావడంతో భారీ భవనాలు నేలమట్టమయ్యాయి. రోడ్లు ధ్వంసం కాగా.. సమాచార వ్యవస్థ స్తంభించిపోయింది. తుర్కియేలో గత 84 ఏళ్ల కాలంలో చోటుచేసుకున్న అతిపెద్ద భూకంపం ఇదే కావడం గమనార్హం.సోమవారం తెల్లవారుజామున అందరూ నిద్రలో ఉండగానే భారీ భూకంపం రావడంతో అంతా శిథిలాల కింద ఇరుక్కుపోయారు. ఈ ఘటన తర్వాత వరుస భూకంపాలు రావడంతో ప్రాణనష్టం తీవ్ర స్థాయిలో జరిగింది. తుర్కియే.. సిరియాలో భూకంపం వచ్చిన ప్రాంతాలు శ్మశానాలను తలపిస్తున్నారు .శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారి ఆర్తనాదాలతో ఆ ప్రాంతాలు హృదయవిదారకంగా మా రాయి. రోజుల గడుస్తున్న కొద్ది భూకంప మృతుల సంఖ్య భారీగా పెరిగిపోతుం డటం శోచనీయంగా మారింది. తాజా సమాచారం మేరకు తుర్కియే.. సిరియాల్లో భూకంప మృతుల సంఖ్య 22 వేలకు పైగా చేరింది. వేలాది మంది క్షతగాత్రులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. శిథిలాల కింద చిక్కుకుపోయిన వారిని వెలికితీసేందుకు ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సహాయం చేస్తున్నా ఇంకా చాలా మంది వాటి కిందే ఉన్నారు.



101 గంటలకు శిథిలాల కింద చిక్కుక్కున్న బాధితులకు తినడానికి ఆహారం.. తాగడానికి నీరు లేక ప్రాణాలు కాపాడుకునేందుకు అల్లాడు తున్నారు. అద్మాన్ మహమ్మద్ అనే వ్యక్తి 17 ఏళ్ల యువకుడు దాహర్తి తాళలేక తన మూత్రం తాగి ప్రాణాలతో బయటపడ్డాడు .తీవ్రమైన చలిగాలుల వణికిస్తున్నా ఎటు కదలేని స్థితిలో చాలామంది మృత్యువుతో పోరాడు తున్నారు. వీరిలో కొందరు మృత్యుంజ యులుగా బయట పడుతు న్నారు. నాలుగు రోజుల శిథిలాల కింద చిక్కుకున్న అద్మాన్ మహమ్మద్ ను రెస్క్యూ టీం కాపాడింది. అతడు ప్రాణాలతో బయటపడిన తర్వాత తల్లిదండ్రులను హత్తుకొని బోరున విలపించాడు.అలాగే అదియామన్ అనే చోట నాలుగేళ్ల చిన్నారి 105 గంటలపాటు శిథిలాల కింద ఇరుక్కు పోయిన ప్రాణాలతో బయట పడింది. ఈ చిన్నారిని తల్లి వద్దకు చేర్చేందుకు అధికారులు ప్రయత్నిస్తుం దన్నారు. ఇస్కెందరన్ ప్రాంతంలో శిథిలాల కింద ఇరుక్కుపోయిన తొమ్మిది మందిలో ఆరుగురిని ప్రాణాలతో కాపాడారు. కిరిఖాన్లో 50 గంటల తర్వాత ఓ మహిళను జర్మనీ బృందం కాపాడింది. మరోచోట ఇద్దరు అక్కాచెల్లెళ్లను రిస్క్యూ సిబ్బంది కాపాడారు. శిథిలాల కింద ఇరుక్కున్న 20ఏళ్ల విద్యార్థిని వాట్సాప్ కాపాడింది. తుర్కియేలో ఓ అపార్ట్ మెంట్లో ఇరుక్కున్న విద్యార్థి సమయస్ఫూర్తితో తాను ఉన్న ప్రాంతాన్ని స్నేహితులకు వాట్సాప్ లో షేర్ చేశాడు.

(మిగతా 2లో)

# ఉగ్రవాదానికి చోటు లేదు

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకోవాల్సిన బాధ్యత అఖిల భారత సర్వీసులపై ఉందని చెప్పారన్నారు. ఈ వాక్యాలు మీ జీవితాంతం గుర్తు పెట్టుకోవాలన్నారు. 7 దశాబ్దాలుగా అంతర్గత భద్రత రంగంలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నామని, ఈ పరిస్థితుల్లో 36 వేల మంది పోలీసులు అమరులయ్యారని హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జీరో టాలరెన్స్ విధానంపై పని చేశామని అమిత్ షా చెప్పారు. దీంతో టెర్రరిస్ట్ ఫండింగ్ పై చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం కసరత్తు చేసిందన్నారు. అమిత్ షా తన ప్రసంగంలో వామపక్ష తీవ్రవాదాన్ని ప్రస్తావించారు. వామపక్ష తీవ్రవాదాన్ని కూడా ప్రభుత్వం నియంత్రించిందని కేంద్ర హోం మంత్రి చెప్పారు. పీఎఫ్ఐ అంశాన్ని అమిత్‌షా ఉదహరించారు. పీఎఫ్ఐని నిషేధించడం ద్వారా ఇలాంటి సంస్థలకు హెచ్చరికక ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని 'నవ భారతం'లో హింసకు, వామపక్ష తీవ్రవాద భావాలకు తావులేదని అమిత్ షా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. వామపక్ష తీవ్రవాదాన్ని, ఎలాంటి హింసనైనా సహించే ప్రసక్తి లేదని అలాంటి విధానాన్ని మోదీ ప్రభుత్వం రూపొందించిందన్నారు .దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత తొలిసారిగా 2022లో నక్సల్స్ ఘటనల్లో 100 మంది కంటే తక్కువ మంది పౌరులు, భద్రతా దళాల సిబ్బంది మరణించారని, 2010తో పోలిస్తే 2022 వరకు వామపక్ష తీవ్రవాద ఘటనలు 76 శాతం తగ్గాయని హోం మంత్రిత్వ శాఖ పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో చెప్పారు.

# ఏపీలో 5 కొత్త మెడికల్ కళాశాలలు

(మొదటిపేజీ తరువాయి)

గుర్తించిన లోపాలు, తీసుకోవాల్సిన చర్యలపై ముఖ్య కార్యదర్శి కృష్ణబాబుతో కలిసి ఫిబ్రవరి 10న ఆమె సమీక్షించారు.తరగతుల ప్రారంభానికి తగ్గట్టు నిర్మాణాలను మార్చిలోగా పూర్తిచేసే బాధ్యత రాష్ట్ర వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ అధికారులదేనని అన్నారు. కళాశాలల్లో 30 శాతంలోపు సిబ్బంది నియామకాలను సత్వరం చేపట్టాలన్నారు. ఫర్నిచర్, పరికరాల కొనుగోలు చర్యలు ముమ్మరం చేయాలని, వీటికి నిధుల కొరత లేదని తెలిపారు. ఈ 5 కొత్త మెడికల్ కళాశాలల్లో 150 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి రానున్నాయి.

### పనుల్లో జాప్యంపై ప్రశ్నించిన ఎన్ఎంసీ..

ఏపీలోని 5 వైద్య కళాశాలల పనుల్లో ఆశించినమేర పురోగతి లేకపోవడంపై రాష్ట్ర ప్రభుత్వాన్ని జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) తనిఖీ బృందాలు ప్రశ్నించాయి. సీనియర్ రెసిడెంట్ల కొరతతోపాటు నిర్మాణాల్లో పురోగతి లేకపోవడంపై తనిఖీ బృందాలు రాష్ట్ర ప్రభుత్వ వివరణ కోరాయి.

పరికరాలు, ఫర్నిచర్ లేకపోవడంపై ప్రశ్నించాయి. ముఖ్యంగా ఐదు జిల్లా ఆసుపత్రులను వైద్య కళాశాలలుగా మార్చాలన్న నిర్ణయం తీసుకునేందుకే వి జయనగరం, రాజమహేంద్రవరం వైద్య కళాశాలల భవనాలు, వసతిగృహాలు నిర్మాణ దశలోనే ఉన్నాయి. మచిలీపట్నం కళాశాల వసతిగృహం, లైబ్రరీ, స్టాఫ్‌రూమ్‌లు, క్వార్టర్స్ నిర్మాణ దశలోనే ఉన్నాయి.

నంద్యాల కళాశాలలో ప్రీ-పారా క్లినికల్ డిపార్టుమెంట్లు లేవు. మిగిలినవాటితో పోలిస్తే ఏలూరు కళాశాల నిర్మాణం బాగా వెనకబడి ఉంది. మరోవైపు ఈ కళాశాలల్లో 208 పరికరాలను సమకూర్చుకోవాల్సి ఉంది. వీటి కొనుగోలుకు ఇప్పటికే టెండర్లు పిలిచారు. ఎన్ఎంసీ బృందాలు గుర్తించిన లోపాలను సరిచేస్తూ నిర్మాణాలను మార్చినాటికి పూర్తి చేయాలని గుత్తేదారులను వైద్య ఆరోగ్య శాఖ ఆదేశించింది.

# 22 వేలకు పైగా చేరిన భూకంప మృతుల సంఖ్య

(మొదటిపేజీ తరువాయి)

దీంతో వారు అక్కడికి చేరుకొని శిథిలాల కింద ఇరుక్కున్న విద్యార్థిని కాపాడారు.ఇదిలా ఉంటే తల్లి బొడ్డు ఊడకుండా పుట్టిన ఓ చిన్నారిని సహాయ బృందం కాపాడారు. ఈ చిన్నారి కుటుంబం మొత్తం చనిపోగా ఆస్పత్రిలో ఆ పాపకు ఓ వైద్య బృందం చికిత్స అందిస్తున్నారు. ఆ పాపకు మాయ అని పేరు పెట్టారు. మాయ అంటే అద్భుతం అని అర్థం. ఈ పాపకు వైద్యుడి భార్య మానవత్వంలో పాలు పట్టిస్తోంది.అయితే సమయం గడిచే కొద్ది శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని ప్రాణాలతో కాపాడటం కష్టంగా మారనుంది. గరిష్టంగా వారం వరకు మాత్రమే ప్రాణాలతో కాపాడే అవకాశం ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఈ నేపథ్యంలోనే శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని కాపాడేందుకు సహాయ బృందాలు అవిశ్రాంతంగా శ్రమిస్తున్నాయి. తుర్కియే భూకంప బాధితులకు భారత్ అన్ని విధాలా సాయం అందిస్తోంది.

# ఏప్రిల్ 3 నుంచి పరీక్షలు..25 నుంచి సెలవులు

**హైదరాబాద్ :**

తెలంగాణలోని పాఠశాలల్లో 1-9 తరగతుల విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్‌మెంట్-2(ఎస్ఏ) పరీక్షల తేదీల్లో విద్యాశాఖ మార్పులు చేసింది. అకడమిక్ క్యాలెండర్‌లో పేర్కొన్న విధంగా ఏప్రిల్ 10 నుంచి పరీక్షలు ప్రారంభం కావాల్సి ఉన్నప్పటికీ ఏప్రిల్ 12 నుంచి ప్రారంభం కానున్నట్లు విద్యాశాఖ తాజాగా ప్రకటించింది. ఏప్రిల్ 3 - 13 వరకు 10వ తరగతి పరీక్షలు జరుగుతుండటంతో మిగిలిన తరగతులకు ఏప్రిల్ 12 నుంచి ప్రారంభించాలని తాజాగా విద్యాశాఖ నిర్ణయించింది. షెడ్యూలు ప్రకారం 1-5 తరగతుల వారికి నాలుగు సబ్జెక్టులే అయినందున వారికి ఏప్రిల్ 17తో ముగుస్తున్నాయి. ఇక 6 నుంచి 9 తరగతుల వారికి ఏప్రిల్ 20 వరకు జరగనున్నాయి. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 21న వెల్లడించి రికార్డుల్లో పొందుపరచాలని విద్యాశాఖ తెలిపింది. ఏప్రిల్ 24న తల్లిదండ్రులతో పాఠశాలలో సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల పురోభివృద్ధిపై చర్చించాలని, క్యుమిలేటివ్ రికార్డులపై తల్లిదండ్రుల సంతకాలు తీసుకోవాలని ప్రిన్సిపల్స్‌కు పాఠశాల విద్యాశాఖ సంచాలకురాలు శ్రీదేవసేన సూచించారు.

### 48 రోజుల వేసవి సెలవులు...

ఈ ఏడాది ఏప్రిల్ 25 నుంచి జూన్ 11 వరకు 48 రోజులపాటు వేసవి సెలవులు ఉండనున్నాయి. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభంకానున్నాయి. మార్చి రెండోవారం నుంచి ఒంటిపూట బడులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 194 మోడల్ స్కూళ్లలో 6వ తరగతిలో కొత్తగా ప్రవేశాలు కల్పించడంతో పాటు 7-10 తరగతుల్లోని ఖాళీ సీట్ల భర్తీకి నిర్వహించే ప్రవేశ పరీక్ష నోటిఫికేషన్ వెలువడింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తు ప్రక్రియ జనవరి 10న ప్రారంభమైంది. ప్రవేశాలు కోరు విద్యార్థులు ఫిబ్రవరి 15 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. విద్యార్థులు పరీక్ష ఫీజు కింద రూ.200 చెల్లించాలి. ఈడబ్ల్యూఎస్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగ విద్యార్థులు రూ.125 చెల్లిస్తే సరిపోతుంది.తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ, హైదరాబాద్ 2023-24 విద్యా సంవత్సరానికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 38 టీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్- సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు నిర్వహించే తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్-2023 నోటిఫికేషన్‌ను విడుదల చేసింది.తెలంగాణ-కరీంనగర్ జిల్లా రుక్మాపూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సైనిక పాఠశాలను ప్రత్యేకంగా బాలుర కోసం ఏర్పాటుచేశారు. సరైన అర్హతలు గల బాలురు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుచేసుకోవచ్చు. రాత, శారీరక సామర్థ్య, వైద్య పరీక్షల ఆధారంగా విద్యార్థుల ఎంపికలు ఉంటాయి.

. సీబీఎస్ఈ 10, 12వ తరగతుల పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ విడుదల చేసింది. వెబ్‌సైట్‌లో హాల్‌టికెట్లను అందుబాటులో ఉంచింది. సంబంధిత పాఠశాలల యాజమాన్యాలు వెబ్‌సైట్ నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. యూజర్ ఐడీ, పాస్‌వర్డ్, ఇతర వివరాలను నమోదుచేసి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి.

# కల్లుదుకాణంలో పేలుడు

**కర్నూలు**

కర్నూలు రుద్రవరం మండలం ఆలమూరులోని కల్లు దుకాణంలో పేలుడు సంభవించి ముగ్గురికి గాయాలయ్యాయి. ఇది పొలాల్లో జంతువుల కోసం పెట్టే పేలుడు పదార్థామా లేక నాటు బాంబా అన్నది తెలియడం లేదు. పేలుడుతో కల్లు దుకాణ యజమాని పడకండ్ల పెద్ద పుల్లయ్య, పెట్నికోట ఉసేన్‌బాషా, బోగిని ఎల్లయ్య తీవ్రంగా గాయపడ్డారు. మరో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. ఏదేమైనా కల్లు దుకాణంలో పేలుడు పదార్థం ఎందుకు నిల్వ ఉంచారు.. ఎవరు ఉంచారనే దానిపై స్థానికుల్లో చర్చనీయాంశంగా మారింది. సమాచారం అందుకున్న శిరివెళ్ల సీఐ చంద్రబాబునాయుడు, ఎస్ఐ నిరంజన్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని కల్లు దుకాణం పరిశీలించారు. కల్లు దుకాణం యజమానిని విచారించారు. గాయపడిన వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. ప్రథమ చికిత్స చేసి 108 వాహనంలో ఆళ్లగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వైద్యాధికారి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. గాయపడిన వారి కాళ్లలో చిన్న పాటి గాజు రవ్వలు గుర్తించామని అన్నారు. ఆలమూరు వీఆర్వో జబేరియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# జగ్గసాగర్ లో రైతుల నిరసన ధర్నాకు సంఘీభావం

**కోరుట్ల**

వ్యవసాయ క్షేత్రంలో కంటే ఎక్కువగా రోడ్డు మీద నిరసనలతో రైతుల సమయం పాడైపోతుంది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు.. జిల్లా లోని మెట్ పల్లి మండలం జగ్గసాగర్ లో రైతులు విద్యుత్తు కోతలను నిరసిస్తు సబ్ స్టేషన్ ముందు తలపెట్టిన నిరసన ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సంఘీభావం ప్రకటించి గ్రామ రైతులతో పాటు నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత ఆమోదయోగ్యమైన రీతిలో రైతు ఉన్నతికి కృషి చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం దీనికి భిన్నంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాల్సిన పనులను వదిలి రైతుల్లో వ్యవసాయం చేద్దాం అనే ఆలోచన లేకుండా చేస్తున్నారని ధ్వజమేత్తారు..రైతులకు 24 గంటల కరంట్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడమే తప్ప కనీసం 6 నుంచి 7 గంటలు కూడా సమయపాలన లేకుండా విద్యుత్తు ఇవ్వడం వలన పంటలు దెబ్బతిని దిగుబడి తగ్గి రైతు నష్టపోయే విధానాలు మంచివి కావని యుద్ధ ప్రాతిపదికన రాష్ట్ర ప్రభుత్వం మొద్దు నిద్ర నుంచి కళ్ళు తెరిచి వ్యవసాయానికి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ను అందించాలని ప్రభుత్వాన్ని



డిమాండ్ చేశారు.. దేశానికి అన్నం పెట్టే రైతుల మీద రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు అధికారులు ఇంతా కక్ష సాధింపు చర్యలకు ఎందుకు దిగుతున్నారనేది అర్థం కావట్లేదని విచారం వ్యక్తం చేశారు.. రైతు వ్యవసాయం కోసం వెచ్చించాల్సిన సమయం వ్యవసాయ క్షేత్రంలో శ్రమించాల్సిన రైతుపాదాలు రోడ్ల పైకి వచ్చి నిరసనలు ధర్నాలు రాస్తా రోకోలు చేసి అరెస్ట్ అయి పోలీస్ స్టేషన్లలో తిరుగుతున్న దుస్థితికి కారణమైన బిఆర్ఎస్ పార్టీని రాజకీయంగా బొంద పెట్టాలని రైతులకు పిలుపు ఇచ్చారు.. 24 గంటలు విద్యుత్ ఇవ్వని పక్షంలో రైతు సంక్షేమం కోసం కాంగ్రెస్ తరపున పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు ..నాడు నేడు భవిష్యత్ లో రైతుల బాగు కోసం కృషి చేసే రైతు హక్కుల కోసం పోరాడే పార్టీ కేవలం కాంగ్రెస్ అని రైతులకు తెలిపారు.. ఈ నిరసన పోరు కార్యక్రమంలో మెట్ పల్లి మండలం కిసాన్ సెల్ కాంగ్రెస్ అధ్యక్షులు పిడుగు తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, మెట్ పల్లి మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఇల్లెందుల రాజు, రైతులు జెడి రవి, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు బండి ప్రశాంత్, కలికోట విజయ్, ఎండి ఉస్మాన్ ,తప్ప రాజేశ్వర్, పిడుగు రాజారెడ్డి ,కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు అందే మారుతి బాపూజీ ,బొల్లె మల్లయ్య ,జైడి మల్లేశం, డబ్బా రాజారెడ్డి ,మానాల లింగ రెడ్డి, తప్ప శ్రీనివాస్ ,పిడుగు హనుమండ్లు ,పాలెపు భూమారాజం ,పుప్పాల గంగాధర్ సంజీవ్, నల్ల భూమేష్, మానాల రాజేష్ ,రాజారపు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

# మానవత్వాన్ని చాటుకున్న యువకుడు

**మెట్ పల్లి :**

మెట్‌పల్లి పట్టణానికి చెందిన ఏనుగందుల ఉదయ్ కుమార్ అత్యవసర సమయంలో ప్లేట్ లెట్స్ దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. కోరుట్ల పట్టణంలోని కేశవ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న లక్ష్మీ నర్సు అను మహిళ కు చికిత్స నిమిత్తం అత్యవసరంగా బి పాజిటివ్ ప్లేట్ లెట్స్ అవసరమని వైద్యులు సూచించగా మహిళ కుటుంబ సభ్యులు ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ డోనర్స్ సభ్యుడు ఉదయ్ కుమార్ ను సంప్రదించారు. దీంతో తానే స్వయంగా బ్లడ్ బ్యాంక్ కి వెళ్లి ప్లేట్ లెట్స్ దానం చేశాడు.అత్యవసర సమయంలో బ్లడ్ కావాలని ఉదయ్ ను సంప్రదించిన వెయ్యి మందికి పైగా రోగులకు రాత్రి పగలు అని తేడాలేకుండా రక్తం, ప్లేట్ లెట్స్ దానం చేస్తూ, చేయిస్తూ యువతకి ఆదర్శంగా నిలుస్తున్నాడు. ఎవరికైనా అత్యవసరంగా రక్తం, ప్లేట్ లెట్స్ అవసరం ఉంటే ఆయన సెల్ నబర్ 9533953301 కు సంప్రదించాలని ఉదయ్ కోరారు. రక్తం, ప్లేట్ లెట్స్ దానం చేస్తూ చేయిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నా ఉదయ్ ను పలువురు అభినందిస్తున్నారు.

# వైభవంగా పునీత లూర్ధు మాత మహోత్సవాలు

**మరియ మాతకు మొక్కలు తీర్చుకున్న భక్తులు**

**సమిష్టి దివ్య బలి పూజా సమర్పించిన బిషప్ డాక్టర్ గాలి బాలి**

**కడప**

కడప నగరంలోని మరియా పురం లో వెలసిన పునీత లూర్ధుమాత తిరుణాల మహోత్సవాలు బిషప్ డాక్టర్ గాలి బాలి సహకారంతో, విచారణ గురువు బిరుసు రాజా పర్యవేక్షణలో తిరుణాల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి గత 2 వతేదీ నుంచి తొమ్మిది రోజులుగా ఉత్సవాలు నిర్వహించారు ఇందులో భాగంగా శనివారం ఉదయం కథోళిక పీఠాధిపతి డాక్టర్ గాలి బాలి సమిష్టి దివ్య బలి పూజా సమర్పించారు ఇందులో జర్మనీ నుంచి వచ్చిన క్రైస్తవ ప్రతి నిధులు పాల్గొన్నారు బిషప్ ప్రధాన ప్రసంగం చేశారు లూర్ధు మాత ఆశీస్సులు అందరికీ మెండు గా ఉండాలని ఆకాంక్షించారు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన లూర్ధు మాత భక్తులు మొక్కులు తీర్చుకున్నారు మధ్యాహ్నం యువతకు క్రీడా పోటీలు,చెక్క భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు మధ్యాహ్నం తిరుణాలకు వచ్చిన వేలాది మంది ప్రజలకు భోజనం సదుపాయం కల్పించారు బండలాగుడు పోటీలు తిలకించేందుకు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు తరలివచ్చారు రాత్రి మరియాపురం పిల్లలచే భక్తి గీతాల నృత్యాలు,యువకులచే యువతకో సందేశం అన్న నాటిక ప్రేక్షకులను అలరించాయి ఈ కార్యక్రమం లో విచారణ సహాయ గురువు కైపు చంద్ర, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పాదర్లు, సిస్టర్స్ కమిటీ అధ్యక్షులు వారాధి జోసెఫ్, ఉపాధ్యక్షుడు పుల్ల గుజ్జు విజయ కుమార్, కార్యదర్శి పుల్లగూర లూర్ధు, సభ్యులు ఎం డి అల్ఫోన్స్, నంది మండలం విజయ రాజు, అల్లూరి జోజప్ప, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశ నుండే సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల,**

సైబర్ నేరగాళ్ల వలల్లో చిక్కుకొని మోసపోయిన వారు ,కొందరు పరువు పోతుందని భయపడిన ప్రాణాలు వదులుకున్న వారు కొందరు, ఆర్థికంగా నష్టపోయి మానసికంగా కృంగిపోయేలా చేస్తున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ భాస్కర్ ఆన్నారు. శనివారం జిల్లా ఎస్పీ భాస్కర్ ఆదేశాల మేరకు జిల్లా ఉమెన్ సెఫ్టీ వింగ్ మరియు స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంటు ఆధ్వర్యంలో జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రత పై శిక్షణ తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు ఆన్లైన్ శిక్షణ అందించారు..ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కల్పించి చైతన్య పరచడమే సైబర్ క్రైమ్ ప్రధాన లక్ష్యం అందులో బాగంగా విద్యార్థి దశలోనే చిన్నారులకు




సైబర్ క్రైంపై అవగాహన కల్పించడంలో భాగంగా ఉమెన్ సెఫ్టీ వింగ్ తెలంగాణ పోలీస్ మరియు స్కూల్ ఎడ్యూకేషన్ డిపార్టుమెంటు ఆద్వర్యంలో జిల్లాలలో 60 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో నుండి 240 మంది విద్యార్థులకు, 120 మంది ఉపాధ్యాయులకు సైబర్ భద్రత పై శిక్షణ తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు శిక్షణ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలని అన్నారు..సైబర్ కాంగ్రెస్‌లో నేర్చుకున్న విషయాల్ని అంబాసిడర్లు తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించాల్సి ఉంటుంద ని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది అని అన్నారు . ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మాత్రమే కాదు.. అందరికీ అవగాహన తప్పనిసరి అని ఎస్పీ అన్నారు. ప్రస్తుత రోజుల్లో టెక్నాలజీ పెరుగుతున్న కొద్ది సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని, ముఖ్యంగా ప్రజలు ఈ సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ముందుస్తూ జాగ్రత్తలు తీసుకోవడం అవసరమని అన్నారు.

# ముందస్తుపై టీడీపీ వ్యూహాలు

**విజయవాడ** :

ఆంధ్రప్రదేశ్ లో ముందస్తు ఎన్నికలు ఖాయమని తెలుగుదేశం పార్టీ గట్టిగా నమ్ముతోంది. ఆ పార్టీ వ్యూహ కమిటీ భేటీలో ఈ మేరకు తీర్మానించేసుకుని ఎన్నికల సన్నాహాలు కూడా ప్రారంభించాలని డిసైడయ్యారు. ముందస్తు ఉండదన్న నమ్మకంతోనే లోకేష్ వచ్చే ఎన్నికల వరకూ పాదయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. కానీ ఇప్పుడు మాత్రం ఖాయమని నమ్ముతున్నారు. టీడీపీకి అందిన సమాచారం ఏమిటి ? వైఎస్ఆర్‌సీపీ అదే ఆలోచనల్లో ఉందా ?ముందస్తు ఎన్నికల విషయంలో టీడీపీ చాలా నమ్మకంగా ఉంది. ప్రభుత్వం ఆర్థిక సమస్యల్లో ఇరుక్కుపోయిందని.. వచ్చే ఆర్థిక సంవత్సరంలో అప్పుల భారం మరింత ఎక్కువ అవుతుందని.. తీసుకున్న రుణాల చెల్లింపులకు వచ్చే ఆదాయం సరి పోదని.. అదే సమయంలో జీతాలు, బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉంటుందని అంచనా వేస్తున్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో కొత్త అప్పుల కోసం కేంద్రం అనుమతి ఇస్తుంది. ఆ అప్పులకు సంబంధించి ఆర్బీఐ వద్ద నాలుగైదు నెలల్లో మొత్తం తీసుకుని పథకాలకు నిధులు పంపిణీ చేసి ఎన్నికలకు వెళ్తారని టీడీపీ వ్యూహకర్తలు ఓ అంచనాకు వచ్చినట్లుగా తెలుస్తోంది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గా లను ఐదు జోన్లుగా విభజించి ముందస్తు ఎన్నికలకు పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని టీడీపీ నిర్ణయానికి వచ్చింది. పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేయడంలో భా గంగా ప్రతి 35 నియోజకవర్గాలను ఒక జోన్‌గా విభజించాలని నిర్ణయించారు. అలాగే జోన్ల వారీ గా సమావేశాన్ని కూడా నిర్వహించే తేదీలను కూడా ఖరారు చేశారు. ఈ నెల 21 నుంచి 25 వరకు ఐదు రోజుల పాటు జోన్ల వారీ సమావేశాలను నిర్వహించనున్నారు. ఈ సమా వేశాల్లో చంద్రబాబు స్వయంగా పాల్గొం టారు. 21న కడపలో, 22న నెల్లూరులో, 23న అమరావతి లో, 24న ఏలూరులో, 25న వి శాఖలో పార్టీ జోన్ సమావేశాలు ఉంటాయి. నేతలు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో అవలంభించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై జోన్ల సమావేశాల్లో చంద్రబాబు స్పష్టత ఇస్తారు. అధికార పార్టీ వైఫల్యాలను ప్ర జల్లోకి బలంగా తీసుకువెళ్లేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై చంద్రబాబు దిశానిర్దేశం చేయనున్నారు. అధికార పార్టీ లో దాదాపు 75 మంది ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లుగా టీడీపీ హైకమాండ్ ఓ అంచనాకు వచ్చింది. పరిస్థితులు దిగజారక ముందే సీఎం జగన్ ఎన్నికలకు వెళ్లే అవకాశం ఉందని ..టీడీపీకి కి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్న నేతలందరూ ప్రజల్లోనే ఉండాలని ఆదేశించారు. జోన్ల వారీ సమావేశాల్లో నియోజకవర్గ ఇంఛార్జ్‌లు, ముఖ్యనేతలు, క్లస్టర్ ఇంఛార్జ్‌లు, డివిజన్ ఇంఛార్జ్‌లు హాజరవనున్నారు. ముందస్తు ఖాయమనుకుంటున్న తెలుగుదేశం లోకేష్ పాదయాత్ర విషయంలో మాత్రం క్లారిటీగానే ఉంది. సీఎం జగన్ అధికారికంగా అసెంబ్లీని రద్దు చేసే చివరి క్షణం వరకూ పాదయాత్ర కొనసాగుతుందని టీడీపీ నేతలు చెబుతున్నారు. అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత పరిస్థితిని బట్టి పాదయాత్ర పై నిర్ణయం తీసుకుంటామని అంటున్నారు. ప్రజల్లో గ్రాఫ్ పడిపోవ డంతో పల్లె నిద్రలు, బస్సు యాత్రల పేరుతో జగన్ ముందస్తు ఎన్నికలకు సిద్ధమవుతున్నారని టీడీపీ నమ్ముతోంది.

## ఇంకా మైలవరం వైసీపీలో కుమ్ములాటలు

**విజయవాడ** :

సీఎం జగన్ పార్టీలో నేతల మధ్య విభేదాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఇప్పటికే నెల్లూరు జిల్లా రాజకీయం హాట్ గా మారిన నేపథ్యంలో అలాంటి పరిస్థితులు ఎక్కడ ఉన్నా నేరుగా ముఖ్యమంత్రే వాటి పరిష్కారంపై శ్రద్ధ చూపిస్తున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. ఇందులో భాగంగానే ఎన్టీఆర్ జిల్లా మైలవరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో రెండు వర్గాలుగా విడిపోయిన నేతలు తన్నులాటకు దిగటంతో క్యాడర్ గందరగోళం ఏర్పడింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అయితే ఇదే నియోజకవర్గంలో సొంత పార్టీకి చెందిన నేతలు గ్రూపులుగా ఏర్పడటంపై జగన్ సీరియస్ గా రియాక్ట్ అయ్యారు. స్థానిక శాసనసభ్యుడు వసంత కృష్ణప్రసాద్ ఉండగా, అదే నియోజకవర్గంలో ఉమ్మడి కృష్ణాజిల్లాలో ఏకైక మంత్రిగా ఉన్న జోగి రమేశ్ కూడా జోక్యం చేసుకుంటున్నారు. తన పాత నియోజకవర్గం కావటం, తన తండ్రి ఇతర కుటుంబ సభ్యులు సైతం అదే నియోజకవర్గంలో పార్టీ కోసం ఆవిర్భావం నుంచి కష్టపడటంతో జోగి రమేశ్ మైలవరం నియోజకవర్గం వైపు మనసు పెట్టుకున్నారు. దీంతో అక్కడ జోగి రమేశ్ వర్గం ఒకటి ఏర్పడి, స్థానిక శాసన సభ్యుడిగా ఉన్న వసంత కృష్ణప్రసాద్ కు వ్యతిరేకంగా పనిచేయటం మొదలుపెట్టింది. ఇది వసంతకు ఇబ్బందిగా మారింది. ఒకే పార్టీలో ఉండి కూడా స్థానిక శాసనసభ్యుడికి వ్యతిరేకంగా కార్య కలాపాలు చేపట్టటం, అదే సమయంలో జోగికి మంత్రి పదవి రావడంతో వసంత అవమానంగా భావించారు. మైలవరంలో మంత్రి జోగి రమేశ్, ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ మధ్య విభేదాలపై ఇరువురు నేతలు బాహాటంగానే కామెంట్స్ చేసుకున్నారు. అయితే ఈ వ్యవహారంపై పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పంచాయితీ కూడా చేశారు. అయినా ఇరువురు నేతలు తమ వైఖరిని మార్చుకోలేదు. దీంతో ఈ వ్యవహారాన్ని కృష్ణా, గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్ గా ఉన్న మర్రి రాజశేఖర్ వద్దకు చేర్చారు. అయినా అక్కడ పంచాయితీ తెగలేదు. చివరకు ముఖ్యమంత్రి జగన్ నేరుగా జోక్యం చేసుకున్నారు. మైలవరంలో నీకేంటి పని అంటూ మంత్రి జోగి రమేశ్ ను జగన్ ను ప్రశ్నించారని, ఎవరి నియోజకవర్గాల్లో వారు పని చేయాలని తెగేసి చెప్పటంతో వ్యవహారం కొలిక్కి వచ్చిందని నేతలు అంటున్నారు. ముఖ్యమంత్రి జోక్యంతో ఈ వివాదం సమసి పోయిందని ఎవరి పనివారు చేసుకుంటామని వసంత వెల్లడించారు. అంతే కాదు తాను ఎప్పటికీ జగన్ వెంటే ఉంటానని క్లారటీ ఇచ్చారు. గతంలో తాను పార్టీ మారుతున్నానని అనేక రకాలుగా తప్పుడు ప్రచారాలు చేశారని అన్నారు. తన తండ్రి చేసిన వ్యాఖ్యలతో తనకు ముడిపెట్టి, పార్టీలో ఉన్నా కోవర్ట్ గా ముద్ర వేసేందుకు ప్రయత్నం జరిగిందని, అయితే ఈ విషయంపై జగన్ కు అన్ని వివరాలను అందించి, జరిగిన వ్యవహారాలు అన్ని ఆయనకు వివరించటంతో సమస్య పరిష్కారం అయ్యిందని వసంత స్పష్టం చేశారు. ఇకనైనా ఇద్దరు నేతలు వివాదాల విడిచిపెట్టి పార్టీ కోసం పనిచేస్తారో లేదో వేచిచూడాలి.

## మార్చి 17న వైసీపీ అభ్యర్థుల ఖరారు...?

**విజయవాడ** :

మార్చి 17 వైసీపీ ప్రజాప్రతినిధులతో సీఎం జగన్ సమావేశం కానున్నారు. ఇప్పటి వరకు వాళ్ల పని తీరుపై ప్రోగ్రెస్ కార్డు ఇవ్వనున్నారు. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు ప్రకటిస్తారనే చర్చ తీవ్రంగా నడుస్తోంది. కొన్ని సీట్లలో అభ్యర్థులను కూడా ఖరారు చేస్తారనే ప్రచారం జోరుగా వినిపిస్తోంది. గడపగడపకు మన ప్రభుత్వం పేరుతో ఎమ్మెల్యేలు ఆయా నియోజవర్గాల్లో ఇంటింటికీ వెళు న్నారు. ఇంకా చాలా మంది వెళ్లడం లేదని ఈ మధ్య జరిగిన సమీక్షల జగన్ తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇప్పుడు మార్చిలో జరిగే సమావేశంలో వారి ప్రోగ్రెస్ చెప్పనున్నారని తెలుస్తోంది. ఈ సందర్భంగా గెలుపు రేసులో ముందంజలో ఉన్న వారిని అభ్యర్థులుగా ఖరారు చేస్తారని పార్టీ వర్గాలు గట్టిగా చెబుతున్నాయి. మరికొన్ని సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యర్థుల ఎత్తుగడను బట్టి అభ్యర్థులను ఖరారు చేయబోతున్నట్టు తెలుస్తోంది. అయితే దీన్ని మరికొందరు నేతలు ఖండిస్తున్నారు. జగన్‌కు ముందస్తు ఆలోచన లేదని... పని చేయని వారి ప్లేస్‌లో వేరే వాళ్లను నియమించే ఛాన్స్ ఉందంటున్నారు. పని తీరు బాగోని వారికి నచ్చచెప్పి మారుస్తారని టాక్ వినిపిస్తోంది. అదే టైంలో పక్క చూపులు చూస్తున్న వారి స్థానంలో కూడా కొత్త వారిని తీసుకొస్తారట. అధికార పార్టీలో సీట్లకు డిమాండ్ ఏ స్థాయిలో ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదు. అందులోనూ వై నాట్ 175 టార్గెట్‌తో ముందుకు వెళుతున్న పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. దీంతో సీట్ల పంచాయితీపై తీవ్రస్థాయిలో చర్చ నడుస్తోంది. 175 నియోజకవర్గాల్లో దాదాపుగా పాత వారే కంటిన్యూ అవుతారని అధినేత గతంలో గతంలో అనేక సార్లు అనేక వేదికలపై స్పష్టం చేశారు. ప్రధానంగా మంత్రివర్గ విస్తరణలో జగన్ చేసిన వ్యాఖ్యలను కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు గుర్తు చేస్తున్నారు. మీ అందరని మరలా చూడాలనుకుంటున్నానని, అందరూ కష్టపడి పని చేస్తే తిరిగి అధికారం మనదే అని జగన్ పిలుపునిచ్చారు. దీంతో దాదాపుగా అందరూ తిరిగి పోటీ చేసే అవకాశం ఉంటుందని భావించారు. అయితే ఎన్నికలకు సంబంధించిన సీజన్ మొదలవటంతో ఊహించని విధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో శాసన సభ్యులు రెబల్స్‌గా మారిపోతున్నారు. పార్టీకి చెందిన ఎంపీ రఘురామ రాజు ఎప్పుడో రెబల్ అయ్యారు. అధికార పార్టీని తీవ్ర స్థాయిలో విమర్శించటం, వైఫల్యాలను బయటకు తీసుకురావటంతోపాటుగా అవినీతి ఆరోపణలు కూడా చేయటం సంచలనంగా మారింది. అయితే కాల క్రమంలో మరింత మంది నేతలు అధికార పక్షానికి వ్యతిరేకంగా బయటకు రావటం చర్చనీయాశంగా మారింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఎదురేలేదనుకున్న నెల్లూరు జిల్లాలో వ్యతిరేక రాగాలు వినిపించటం మొదలయ్యాయి. జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా పేరు పొందిన కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి కూడా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సంచలన కామెంట్స్ చేయటం, ఆయనకు మద్దతుగా మరికొందరు నాయకులు మాట్లాడటం పార్టీని ఇరుకన పెట్టింది. దీంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి, కోటం రెడ్డి వ్యవహారంపై పార్టీ నేతలతో పంచాయితీ చేసి మరి ఎంపీ ఆదాలను రంగంలోకి దించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం వ్యవహారం సంచలనంగా మారటంతో అదే జిల్లా నుంచి ఉదయ గిరి శాసన సభ్యుడు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయనకు అకస్మాత్తుగా గుండెపోటురావటంతో ఆ వ్యవహారం కాస్త పక్కకు వెళ్లింది. అంతర్గతంగా కూడా ఈ వ్యవహారం పార్టీ శాసన సభ్యులపై తీవ్ర ప్రభావం చూపిందని నాయకులు అంటున్నారు. పార్టీకి చెందిన ముఖ్య నేతలు, శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభ్యులతోపాటుగా ఇతర నేతల ఫోన్‌లను కూడా ట్యాప్ చేశారనే ప్రచారం మొదలైంది. ఇదంతా ఒక ఎత్తైతే పార్టీలో వారసుల వ్యవహారం కూడా చర్చనీయాశంగా మారింది. ఇప్పటి వరకు ఉన్న శాసన సభ్యుల్లో కొందరు తమ వారసులకు టిక్కెట్‌లను ఇప్పించే అంశంపై జగన్‌పై తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మొదలవటంతో వారసులకు టిక్కెట్‌లను ఇప్పించాలనే నేతలు కూడా కాస్త ఆలోచనలో పడ్డారని అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికే వారసులకు టిక్కెట్ దక్కకపోతే ఎంచేయాలనే విషయాలను కూడా పార్టీ నేతలు స్వయంగా ఫోన్‌లో మాట్లాడారనే ప్రచారం ఉంది. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించిన వ్యవహారంపై వివాదం నెలకొన్న సమయంలో ఇది నాయకులను గందరగోళానికి గురి చేస్తుందనే టాక్. ఈ పరిస్థితులన్నీ ఇలా ఉంటే మార్చిలో వైఎస్ జగన్ నిర్వహించే సమావేశంలో ఏం చెప్తారు, ఏం చేస్తారనే ఊహాగానాలు చాలానే ఉన్నాయి. సమస్యలేని నియోజక వర్గాల్లో అభ్యర్థులను ప్రకటించే ఛాన్స్ ఉందంటున్నాయి పార్టీ వర్గాలు. ఇంతలో కొందరి ఆశావాహులకు ఎమ్మెల్సీలు ఇచ్చే ఛాన్స్ ఉందంటున్నారు. దీంతో కొందరి అసంతృప్తిని కంట్రోల్ చేసి.. పోటీ చేసే అభ్యర్థులకు లైన్ క్లియర్ చేయవచ్చని వైసీపీ ఆలోచనగా కనిపిస్తోంది.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో అరెస్ట్

**వైఎస్సార్ ఎంపి మాగుంట తనయుడు**

**రాఘువ రెడ్డి అరెస్టు**

**ఢిల్లీలో అరెస్ట్ చేసిన ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్**



దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న లిక్కర్ కుంభకోణంలో అరెస్టుల పర్వం కొనసాగుతుంది దేశంలోని అనేకమంది ప్రముఖులు కు ఈ లిక్కర్ కుంభకోణం తో సంబంధం ఉన్నట్టు గుర్తించిన ఈడి ఇప్పటికే దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో వారి కి సంబంధించిన ఇల్లు, కార్యాలయాలతో పాటు వారి బంధువుల ఇళ్లలో కూడా అనేక సార్లు సోదాలు నిర్వహించి కీలక సమాచారం,ఆధారాలు సేకరించింది, ఈ క్రమంలో శోధాలు చేస్తూనే అరెస్టులు మొదలుపెట్టింది.

ఇప్పటికే ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద క్రేజీవాల్ తో పాటుగా తెలంగాణ ముఖ్యమంత్రి కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆంధ్ర ప్రదేశ్ అధికార ప్రభుత్వానికి సంబంధించిన ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి కి సంబధించిన వారికి నోటీసులు జారీ చేసిన ఈడి, ఎంపీ కొడుకు రాఘవ రెడ్డి ని అరెస్టు చేయడం సంచలనం కలిగిస్తుంది. శుక్రవారం మధ్యాహ్నం రాఘవను ఈడీ అధికారులు ప్రశ్నించారు. తరువాత అదుపులోకి తీసుకున్నారు. శనివారం అయనను న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. మంగళవారం నాడు ఎమ్మెల్సీ కవిత మాజీ ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబును ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. .ముందు ముందు ఇంకెవరిని అరెస్ట్ చేయబోతున్నారో అని ఆసక్తి నెలకొంది

## సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణానికి రూ.7,350 కోట్లు

**హైదరాబాద్**

రాష్ట్రంలో సొంత స్థలాల్లో డబుల్ బెడ్రూమ్ ఇళు నిర్మించుకునేందుకు ప్రభుత్వం 2023–24 ఆర్థిక సంవత్సరానికి రూ. 7,350 కోట్లు కేటాయించింది. కుటుంబానికి రూ. 3 లక్షలు చొప్పున ఆర్థికసాయం అందించనున్నట్లు తెలిపింది. వచ్చేఏడాదికి డబుల్ బెడ్రూమ్ పథకం కింద గృహాల నిర్మాణానికి చర్యలు వేగవంతం చేయనున్నట్లు ప్రభుత్వం శాసనసభకు వెల్లడించింది. ప్రభుత్వం ఇంతవరకు 2.75 లక్షల డబుల్ బెడ్రూమ్ ఇళ్లను మంజూరు చేయగా దాదాపు 1.37లక్షల గృహాల నిర్మాణం పూర్తయింది. మరో 53,984 ఇళ్ల నిర్మాణం 90 శాతం పూర్తికాగా మిగతావి నిర్మాణదశలో ఉన్నాయి. లబ్ధిదారుల వాటా లేకుండా ప్రభుత్వమే పూర్తి నిధులు వెచ్చించి చేస్తున్న నిర్మాణాలు వేగంగా పూర్తిచేసి అందించనున్నట్లు ప్రభుత్వం వివరించింది. ఈమేరకు లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించేందుకు సాంకేతిక సాయాన్ని తీసుకోనున్నామని, ఇంతవరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ గృహనిర్మాణాల్లో లబ్ధి దారులుగా ఎంపికైన వారు దరఖాస్తుదారుల్లో ఉంటే వారిని తొలగించి, ఏ పథకం కింద లబ్ధి పొందనివారికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. సొంత జాగాల్లో ఇళ్లు నిర్మించుకునేవారికి ప్రభుత్వం 2023–24లో 4 లక్షల మంది వరకు లబ్ధిదారులకు సాయం అందించనుంది. ఈమేరకు పట్టణ ప్రాంతాల్లో 2,21,800 మందికి, గ్రామీణ ప్రాంతాల్లో 1,78,200 మందికి ఆర్థికసాయం అందించడానికి నిర్ణయించింది. కరోనా తదితర కారణాలతో రెండేళ్లుగా గృహనిర్మాణాలు నెమ్మదించాయి. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాదికి పీఎంజీఏస్వై గ్రామీణ, పట్టణ, డబుల్ బెడ్రూమ్, సొంత జాగాల్లో గృహాల పథకం కింద మొత్తం 5.35 లక్షల ఇళ్లకు లక్ష్యం పెట్టుకుంది.

## హమారా ప్రసాద్ పై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలి

**ఎమ్మిగనూరు**

పట్టణంలోని ఫిబ్రవరి 11 శనీవారం స్థానిక మాల మహానాడు కార్యాలయం నందు మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నర్సన్న, మాల మహానాడు తాలూకా అధ్యక్షులు బడుమెద్దుల. రవిచంద్ర లు మాట్లాడుతూ ప్రపంచ మేధావి, భారతదేశానికి రాజ్యాంగాన్ని రాసిన మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్. అలాంటి మహనీయుడు ఫొటోను పట్టుకొని సోషల్ మీడియాలో అసభ్యకరమైన మాటలతో మాట్లాడిన హమార ప్రసాద్ పై దేశద్రోహం కేసు నమోదు చేసి, నడి రోడ్డులో ప్రజలందరూ సమక్షంలో ఉరితీయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి తప్పుడు వాక్యాలు ఎవరు చేసినా కూడా ఇలానే చేయాలని, అప్పుడే మహనీయులు పైన మచ్చ పడకుండా ఉంటుదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ నాన్‌'క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని పెంచేదిలేదనడం అన్యాయం

### ప్రధానమంత్రికి తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం బహిరంగ లేఖ

**హైదరాబాద్**

ఓబీసీలకు గత ఏడేళ్ళుగా అమలులో ఉన్న నాన్ క్రిమిలేయర్ 8లక్షల ఆదాయ పరిమితి 'సంతృప్త స్థాయి'లో ఉందని, ఈ పరిమితిని పెంచాల్సిన అవసరం లేదని కేంద్రం ప్రకటించడం బీసీలకు తీరని అన్యాయం చేయడమే నని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు పేర్కొన్నారు. ఈమేరకు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్రమోడీకి బహిరంగలేఖ రాసారు. కేంద్ర ప్రభుత్వ డిఓపిటి నిబంధనలను, జాతీయ బీసీ కమిషన్, ఓబీసీ పార్లమెంటరీ స్థాయీ సంఘం సిఫారసులను కూడా పరిగణలోకి తీసుకోకపోవడం, పైగా ఆదాయ పరిమితిని పెంచే ఆలోచన కేంద్రానికి లేదని ప్రకటించడం దుర్మార్గమని పేర్కొన్నారు.

లోక్‌సభలో కేంద్ర, సామాజిక న్యాయ సాధికారికత మంత్రి డా? వీరేంద్రకుమార్ ఈ విధంగా తెల్పడం పట్ల తీవ్రనిరసన వ్యక్తం చేసారు. 2015లో జాతీయ బీసీ కమిషన్ నాన్‌క్రిమిలేయర్ స్థితిని నిర్ణయించడానికి ప్రస్తుతం కూడా అమలులో ఉన్న ఆదాయ పరిమితిని 8లక్షల నుండి 15లక్షలకు పెంచాలని సిఫారసు చేసింది. అందుకు అనుగుణంగా ఒక నివేదికను కేంద్రానికి పంపింది. కాగా ఆనాటి సిఫారసులు తమ పరిశీలనలో లేవని కేంద్ర మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్ చెప్పడం సభను తప్పుదోవ పట్టించడం బీసీలకు ప్రగతిని నిరోధించడమే నని పేర్కొన్నారు.

ఓబీసీ రిజర్వేషన్లు కేంద్రంలో అమలులోకి వచ్చినప్పటినుండి డిఓపిటి, ఎన్‌సీబీసీలు సమీక్షించి సిఫారసులు చేసిన దరిమిలా అన్ని ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు కొంత జాప్యం చేసినప్పటికీ, ఆదాయ పరిమితిని పెంచుతూ వచ్చాయి. 1993 నుండి ఒకలక్ష పరిమితితో ఆరంభమైన ఈ విధానం 8 లక్షల వరకు చేరుకుంది. ఈ పరిమితి 2017లో స్థిరీకరించడం జరిగింది. డిఓపిటి నిబంధనల ప్రకారం ప్రతి మూడేళ్ళకొకసారి ఆదాయ పరిమితిని సమీక్షించాల్సి ఉంటుంది. అలా పరిశీలించినప్పుడు ఇప్పటికే 2020 నాటికి ఒక గడువు, 2023లో మరో గడువు ముగియనుంది. కాగా పరిమితి పెంపుకోసం చాలానాళ్ళుగా నిరీక్షిస్తున్న ఓబీసీల ఆశలను అడియాశలు చేస్తూ కేంద్రం పెంపుదల చేయబోమని ప్రకటించడం పట్ల బీసీలు నిరాశకు గురౌతున్నారు. ఏ ఆధారం, సమీక్ష నిర్వహించకుండా గతంలోని 8 లక్షల ఆదాయ పరిమితి సంతృప్త స్థాయిలో ఉందని కేంద్ర మంత్రి ప్రకటించడం, బీసీల పట్ల కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు.

ఏళ్ళతరబడిగా ఓబీసీలు చేస్తున్న డిమాండ్‌లను కేంద్రం పెడచెవిన పెడుతూనే ఉంది. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. బీసీలకు అండగా నిలబడి బరోసానిచ్చే రాజ్యాంగబద్ధమైన జాతీయ బీసీ కమిషన్‌కు ఒక ఛైర్మన్‌ను మాత్రమే నియమించి, వైస్‌ఛైర్మన్, సభ్యులను నియమించకపోవడం వలన ఆ సంస్థ ఒక నిరుపయోగమైన వ్యవస్థగా మారిపోయింది. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగిపోయి, ధరలకు రెక్కలు వచ్చాయి. ప్రయివేటీకరణ, కార్పోరేటీకరణ పెరిగిపోయింది. వెరశి సామాన్య, మధ్యతరగతి కుటుంబాల జీవితాలు భారంగా మారిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఆదాయ పరిమితి పెంచడం ద్వారా కొంతమేరకైన అవకాశాలు పొందవచ్చు అని ఎదురుచూస్తున్న ఓబీసీలకు నిరాశే మిగల్చడం, ప్రజాస్వామ్య పాలకులు చేసే పని కాదన్నారు.

దేశంలో 56% జనాభా కల్గిన ఓబీసీల సమస్యలను, వారి కనీస అవసరాలను నెరవేర్చకుండా గాలికి వదిలివేయడం సబబు కాదు. ఓబీసీ వర్గాల నుండి ప్రధానమంత్రి స్థాయికి ఎదిగిన శ్రీ నరేంద్రమోడి ఈ వర్గాలకు ఎంతో మేలు చేస్తారని ఎన్నో ఆశలు ఆకాంక్షలు పెట్టుకున్నప్పటికీ ప్రజలు ఇబ్బందుల పాలు కావడం బాధాకరమన్నారు. కేంద్రం తన వైఖరిని మార్చుకొని వెంటనే నాన్ క్రిమిలేయర్ ఆదాయ పరిమితిని 15లక్షలకు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మెజారిటీ ప్రజలను వారి ఆకాంక్షలను నెరవేర్చకుండా పాలన సాగడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ప్రజాస్వామ్య మౌలికతకు విఘాతం. ప్రధానమంత్రి గారు తగు చర్యలు తీసుకుంటారని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి

**అశ్వారావుపేట**



రోడ్డు ప్రమాదంలో ఒక ఉపాధ్యాయుడు మృతి చెందాడు. దమ్మపేట మండలం అచ్యుతాపురం స్టేజ్ వద్ద జాతీయ రహదారిపై ఒక కారు అదుపుతప్పి చెట్టును ఢీకొట్టింది. ప్రమాదంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి గ్రామానికి చెందిన ఏవి శ్రీనివాసరావు అనే వ్యక్తి మృతి చెందాడు. మృతుడు దమ్మపేట మండలం యూపి చలమప్పగుడెంలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు.

## బైకు పై శాసనసభకు వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్**




గోషామహల్ ఎమ్మెల్యే రాజా సింగ్ శనివారం నాడు బైకు పై అసెంబ్లీకు వచ్చారు. ప్రభుత్వం తనకు కేటాయించిన బులెట్ ప్రూఫ్ కారు కు నిరసనగా బైక్ పై అసెంబ్లీ కి వచ్చారు. గత కొద్ది రోజులుగా తన అధికారిక బులెట్ ప్రూఫ్ వాహనం మొరాయిస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని రాజా సింగ్ మండిపడుతున్నారు. శుక్రవారం నాడు ప్రగతి భవన్ గెట్ కు రాజా సింగ్ తన వాహనం అడ్డం పెట్టారు. ప్రగతి భవన్ వద్దే కారు వదిలి పెట్టి వెళ్లారు. పోలీసులు కార్ ను స్వాదీనం చేసుకుని పంజాగుట్ట పిఎస్ కు తరలించారు

## జీతాలు ఇవ్వలేని స్థితితో సింగరేణి

**ఇల్లెందు**

రెగ్యులర్ కార్మికులను తొలగించి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పెట్టి ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతోందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో గనికార్మికుల పాత్ర ఎంతో ఉంది. ఒకప్పుడు 70వేలు ఉన్న ఉద్యోగులు 40వేలకు తగ్గిపోయారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఓపెన్ కాస్ట్ గనులను ప్రయివేటుకు కట్టబెడుతున్నారు. సింగరేణిని ప్రయివేటు పరం చేయొద్దని పార్లమెంటులో కేంద్రాన్ని నిలదీశామని అన్నారు.
సింగరేణి ఆధీనంలో ఉన్న గనులను ప్రయివేటుకు అప్పగించి దోపీడికి పాల్పడుతున్నారు. గనులను ప్రయివేటుకు కట్టబెట్టి 25వేల కోట్లు దోపీడికి పాల్పడాలని చూస్తున్నారు. సింగరేణికి జెన్ కో 12 వేల కోట్ల బకాయి పడింది. అందుకే సింగరేణిలో కార్మికుల జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఉంది. వీటన్నింటికి సిఎండీ శ్రీధర్ కారణం. క్రిమినల్ కేసులు ఉన్న అధికారి సిఎండీగా ఉండటానికి వీల్లేదని అన్నారు.

## సుధాకర్ విజయానికి సమష్టి కృషి చేయాలి

**పెందుర్తి**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్సీపీ బలపర్చిన సీతంరాజు సుధాకర్ విజయానికి పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు అందరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్రాజ్ పిలుపునిచ్చారు. పెందుర్తి మండలం రాంపురంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో సీతంరాజు సుధాకర్ తో కలిసి ఎమ్మెల్యే పార్టీ ముఖ్య నేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదీప్ రాజ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి పాలనలో ప్రతి ఒక్కరికీ మంచి జరుగుతోందన్నారు. కరోనా సమయంలో కూడా రాష్ట్ర ప్రజలను ఆదుకున్నారన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ బలపర్చిన సీతం రాజు సుధాకర్ను గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులంతా కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ... రాష్ట్రంలో వైఎస్సార్సీపీకి పెద్ద ఎత్తున ప్రజలు బ్రహ్మరథం బ్రహ్మానందం పడుతున్నారని ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా వైఎస్సార్సీపీ విజయకేతనం ఎగురవేస్తుం దని తెలిపారు. ఉద్యోగులంతా తమ వెంటే ఉన్నారన్నారు. ఏప్రాంతం, ఏవర్గం తమకు వ్యతిరేకం కాదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు.

## కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం సంభవించింది. రెండు ఫైర్ ఇంజన్లు తో అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలని అదుపు లోకి తెచ్చారు. ఈరోజు రెండో శనివారం కార్యాలయానికి సెలవుకావడంతో సిబ్బంది ఎవరూ లేరు. ఈ అగ్ని ప్రమాదంలో ఏ ఏ ఫైళ్లు దగ్ధం అయ్యాయి, ఎంతవరకు నష్టం కలిగిందని అనే అంశాలు తెలియాల్సి ఉంది. ఇప్పటికే నెల్లూరు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గతంలో రెండుసార్లు అగ్ని ప్రమాదం చోటు చేసుకున్నది తెలిసిందే. కోట్ల రూపాయల కుంభకోణాలకు సంబంధించి అనేక కేసులకు సంబంధించిన ఫైళ్లు దగ్ధం అవ్వగా నేడు జరిగిన అగ్నిప్రమాదం లో ఏమి ఫైల్ తగలబడ్డాయో,ఏమి నష్టం జరిగిందో విచారణలో తెలియాల్సి ఉంది...

# రవాణా శాఖలో ఆకాశరామన్న ఉత్తరాలు

**నెల్లూరు :**

రవాణా శాఖలో అవినీతి ఏ స్థాయిలో జరుగుతుందో అందరికీ తెలుసు. వాహనాల రిజిస్ట్రేషన్ దగ్గర్నుంచి, డ్రైవింగ్ లైసెన్స్ ల వరకు అన్నింట్లోనూ అవినీతికి ఆస్కారం ఉంది. చేయి తడపనిదే పని కాదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కొన్ని సార్లు నేరుగా ఆఫీస్ కి వెళ్లి పని చేయించుకోవడం కుదరదని దళారీలను ఆశ్రయిస్తుంటారు సామాన్య ప్రజలు. అదే అదనుగా ఆర్టీఏ ఆఫీస్ ల వద్ద తిష్టవేసుకుని ఉండే దళారీలు లోపల కొంతమంది సిబ్బందిని మచ్చిక చేసుకుని తమ పనులు పూర్తి చేసుకుంటుంటారు. చివరకు ఆ భారమంతా ప్రజలపైనే మోపుతారు. లోపల లంచాలు ఇవ్వనిదే పనికాదని చెప్పి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తుంటారు.ఇటీవల నెల్లూరు జిల్లాలో జరిగిన ఓ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇతర రాష్ట్రాల్లో కొన్న వాహనాలను నెల్లూరుకి తీసుకొచ్చి తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారనే ఫిర్యాదుతో పెద్దస్థాయి అధికారులు బలయ్యారు. ఆ మచ్చ అలా ఉండగానే ఇప్పుడు మరో చిక్కొచ్చి పడింది. పదే పదే నెల్లూరుకి చెందిన సిబ్బందిపై ఉన్నతాధికారులకు ఆకాశ రామన్న ఉత్తరాలు అందుతున్నాయి. పలానా మోటర్ వెహికల్ ఇన్ స్పెక్టర్లు లంచాలు అడుగుతున్నారని, అసిస్టెంట్ ఎంవీఐలు ప్రజల్ని ఇబ్బంది పెడుతున్నారని, హెడ్ ఆఫీస్ కి ఏజెంట్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ఏజెంట్లు తమకు తాముగా ఈ ఫిర్యాదులు చేయకుండా సామాన్య ప్రజల రూపంలో ఆకాశ రామన్న ఉత్తరాలు రాస్తున్నారు. వెబ్ సైట్స్ లో కంప్లయింట్లు పెడుతున్నారు. నెల్లూరుతోపాటు చాలా చోట్ల ఆర్టీఐ ఆఫీసుల్లో ఇలాంటి సమస్య ఉంది. ఫిట్ నెస్ సర్టిఫికెట్లను నిర్ణీత సమయంలోగా వాహనదారులు రెన్యువల్ చేయించు కోవాల్సి ఉంటుంది. అలా రెన్యువల్ చేయించుకోవాలంటే కచ్చితంగా ఇన్సూరెన్స్ తప్పనిసరి. అయితే వాహనదారులు ఇన్సూరెన్స్ చెల్లించడానికి వెనకాడుతుంటారు. ఈ క్రమంలో దళారీలు రంగప్రవేశం చేస్తుంటారు. ఇన్సూరెన్స్ లేకుండానే దానికి పెట్టే ఖర్చులో సగం ఖర్చుతో పనికాని చ్చేస్తామంటూ నమ్మబలుకు తుంటారు. డూప్లికేట్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లు చూపించి ఫిట్ నెస్ సర్టిఫికెట్లు తెప్పిస్తుంటారు. ఇటీవల కాలంలో వచ్చిన ఉద్యోగులు దళారీలకు సహకరించ డంలేదు. డూప్లికేట్ ఇన్సూరెన్స్ సర్టి ఫికెట్లను వారు వెబ్ సైట్ లో సరిచూస్తున్నారు. వెబ్ సైట్స్ లోఆయా కంపెనీల ఇన్సూరెన్స్ నెంబర్లతో వాటిని పోల్చి చూస్తున్నారు. ఇన్సూరెన్స్ ఒరిజినల్ కాదు అని తేలితే వెంటనే ఫిట్ నెస్ కి కొర్రీలు పెడుతు న్నారు. నిజాయితీగా పనిచేస్తున్న కొంతమంది అధికారులతో దళారీలకు గిట్టు బాటు కావడంలేదు. దీంతో వారు బ్లాక్ మెయిలింగ్ కి పాల్పడుతున్నారు. అధికారులు ఒరిజినల్ ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ల కోసం పట్టుబడుతుం డటంతో.. దళారీల ఆటలు సాగడంలేదు. దీంతో వారంతా పై అధికారులకు తప్పుడు ఫిర్యాదులు చేస్తున్నారు. ఫిట్ నెస్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఎంవీఐలు, అసిస్టెంట్ ఎంవీఐలు వేధిస్తున్నారని ఆకాశ రామన్న ఉత్తరాలు రాయిస్తున్నారు. వేర్వేరు ఫోన్లనుంచి టోల్ ఫ్రీ నెంబర్లకు కంప్లయింట్ లు పెడుతున్నారు. దీంతో నిజాయితీగా పనిచేస్తున్న సిబ్బంది తమకెందుకీ కష్టాలంటూ ఇబ్బంది పడుతున్నారు. దళారీలు మానసికంగా వేధిస్తున్నా తాము మాత్రం ఉద్యోగానికి ద్రోహం చేయబో మంటున్నారు. ఈ క్రమంలో ఉన్నతాధికారుల వద్దకు వస్తున్న ఫిర్యాదులు ఇప్పుడు సంచలనంగా మారాయి.

# వైద్య ఆరోగ్యశాఖలో ఏం జరుగుతోంది...

**మెదక్ :**

ప్రజలకు అందుబాటులో ప్రజావైద్యం ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చోట పీహెచ్‌సీలు ఏర్పాటు చేసింది. అయితే అక్కడక్కడ పూర్తి స్థాయిలో ఉద్యోగులను, సిబ్బందిని నియమిం చకపోవడంతో డిప్యూటేషన్‌కు అవకాశం కల్పించారు. ఇక్కడే గందరగోళం ప్రారంభమైంది. ఏ స్థాయి పోస్టులు ఏవిధంగా డిప్యూటేషన్ ఇవ్వాలనే సోయి వైద్యారోగ్యశాఖ ఉన్నతాధికారులకు లేదని తెలుస్తోంది. లేకపోతే అక్కడ పీహెచ్ సీ పూర్తిస్థాయిలో కొనసాగిం చాలంటే స్థాయిలతో సంబంధం లేకుండా డిప్యూటేషన్?కు అవకాశం కల్పించారు. కానీ ఆ డిప్యూటేషన్? పద్ధతిలో వచ్చిన వైద్యారోగ్య శాఖలోని సిబ్బంది సక్రమంగా విధులు నిర్వర్తిస్తున్నారా లేదా తెలుసు కోవాల్సిన సూపర్?వైజర్లు, జిల్లా వైద్యాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడ గమనార్హం. రంగారెడ్డి జిల్లా వైద్యాశాఖలో ఏమి జరుగుతుందో, ఎంతమంది సిబ్బంది పనిచేస్తున్నారో... ఎవరు ఎక్కడ డిప్యూటేషన్ పద్ధతిలో వచ్చారనే విషయం జిల్లా వైద్యాధికారికి తెలియకపోవడం విడ్డూరంగా ఉంది. రంగారెడ్డి జిల్లా వైద్యాశాఖాధికారి పర్యవేక్షణలో ఉందా లేక సూపర్ వైజర్ల చేతల్లో ఉందా అనే విషయం అనుమానాలకు దారి తీస్తుంది. రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండల పరిధిలోని పీహెచ్‌సీ సెంటర్‌లో శ్రీరామ సుధాకర్ హెల్త్?ఎడ్యూకేటర్ హోదాలో పనిచేస్తున్నారు. ఆయన పోస్టింగ్ సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో, కానీ డిప్యూటేషన్‌పై 2021 నవంబర్ 8 నుంచి 2022 నవంబర్ 7 వరకు డిప్యూటేషన్?ఆర్డర్ తెచ్చుకుని బాలాపూర్ పీహెచ్‌సీకి వచ్చారు. గడువు ముగిసి మూడు నెలలు అయినప్పటికీ రంగారెడ్డి జిల్లా అధికారులు రిలీవ్ చేయలేదు. ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నట్లు అటెండెన్స్ తీసుకుని సంగారెడ్డిలో వేతనం పొందుతున్నారు. సంగారెడ్డి డీఎంహెచ్‌వోను ఈ విషయంపై ఫోన్‌లో మాట్లాడితే సుధాకర్ డిప్యూటేషన్ రద్దు చేయాలని నెల క్రితమే రంగారెడ్డి కలెక్టర్, డీహెచ్, డీఎంహెచ్‌వోకు లేఖ రాసినట్లు తెలిపారు.రంగారెడ్డి జిల్లా ఆమన్?గల్లు పీహెచ్‌సీలో సూపర్?వైజర్‌గా విధులు నిర్వహించే శ్రీనివాస్.. 4 ఏండ్లుగా బాలాపూర్ పీహెచ్‌సీలో ఎలాంటి అధికారిక ఆర్డర్ లేకుండా విధులు నిర్వహిస్తున్నట్లు చూపిస్తున్నారు. ఆయనకు ఆర్డర్ ఇవ్వకపోగా బాలాపూర్‌లో పనిచేసేందుకు వీలులేదు. ఆమనగల్లు వెళ్లాలని ఆదేశాలు ఇచ్చేందుకు సిద్ధమైన డీఎంహెచ్‌వో.. తర్వాత నిర్ణయాన్ని ఎందుకు వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తున్నది.తలకొండపల్లి పీహెచ్‌సీలో పనిచేసే సీహెచ్‌వో జ్ఞానేశ్వర్ 18 నెలలుగా కందుకూరు డివిజన్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. అదేవిధంగా తలకొండపల్లిలో విధులు నిర్వహించే అటెండర్ యాదయ్య 18 నెలలుగా డీఎంహెచ్‌వో ఆఫీస్‌లో విధులు నిర్వహించడం ఏమిటని మండల ప్రజలు, రోగులు మండపడుతున్నారు

## ధ్వజారోహణంతో వేడుకగా శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**తిరుపతి**



తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ధ్వజారోహణంతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 7 గంటల నుండి ధ్వజారోహణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అర్చకుల వేదమంత్రోచ్చారణ, శంఖనాదాలు, శివనామ స్మరణ మధ్య ధ్వజారోహణ ఘట్టం శాస్త్రోక్తంగా జరిగింది. పంచమూర్తులైన శ్రీ సోమస్కంధమూర్తి, శ్రీ కామాక్షి అమ్మవారు, శ్రీ వినాయక స్వామి, శ్రీ చండికేశ్వరస్వామి, శ్రీ వల్లి, దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామివారి ఉత్సవ మూర్తుల సమక్షంలో ఉదయం 8.54 గంటలకు మీన లగ్నంలో నంది చిత్రంతో కూడిన వస్త్రాన్ని ధ్వజపటానికి చుట్టి ధ్వజస్తంభంపైకి అధిరోహింపచేశారు. ఆలయ ప్రధానార్చకులు శ్రీమణిస్వామి, కంకణభట్టర్ శ్రీ ఉదయస్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం శాస్త్రోక్తంగా జరిగింది.

## ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ కృషి అభినందనీయం

**సినీ డైరెక్టర్ కాశీ విశ్వనాథ్ అభినందన**

**హైదారాబాద్**

ప్రకృతి పట్ల ఉదాసీనత పెరిగి పోయి విపత్తులు కొనసాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్ తన బాధ్యతగా ప్రకృతి పరిరక్షణ కోసం పరి శ్రమించడం అభినందనీయమని సినీ దర్శకుల సంఘం అధ్యక్షులు, ప్రముఖ నటులు వై. కాశీ విశ్వనాథ్ అన్నారు. శనివారం ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవల ప్మెంట్ కౌన్సిల్ గౌరవాధ్యక్షులు ఉప్పల వెంకటేష్ గుప్తా, వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్సీ హెచ్ రంగయ్య తదితరులు కాశీ విశ్వనాథ్ ను ఫిల్మ్ నగర్లో కలిసి సంస్థ రూపొందించిన 2023 సంవత్సర క్యాలెండర్ అందజేశారు. ఈ సంద ర్భంగా దర్శకులు కాశీ సంస్థ కృషిని కొనియా డారు. తానూ ప్రకృతి ప్రేమికుడినే నని తన వంతుగా సంస్థ కృషికి సహకరిస్తానన్నారు. ఇంకా సినీ, టీవీ నటులు, యాంకర్ టి.వి. రమణ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టులో ఫుడ్ పాయిజన్

**పోలవరం**

ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టులో ఫుడ్ పాయిజన్ అయ్యి సుమారు 70 మంది పోలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారిలో నలుగురికి అస్వస్థత గురయ్యారు. శుక్రవారం రాత్రి బాధితులు తిన్న నే భోజనం కలుషితం కారణంగా విరోచనాలు వాంతులు అయ్యాయని కార్మికులు చెబుతున్నారు.
ఈ విషయంపై డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ దీనివల్ల కార్మికులు అస్వసతకు గురయ్యారు అనే విషయాన్ని పూర్తిగా పరిశీలించిన తర్వాత చెబుతామని అన్నారు.
ఈ విషయం తెలుసుకున్న పోలవరం డిఎస్పి లతా కుమారి పోలవరం ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి డాక్టర్ తో మాట్లాడారు. అసలు ఏం జరిగింది ఎందుకు ఇంత మంది కార్మికులు ఒక్కసారిగా అస్వస్థత కు గురయ్యారని అడిగి తెలుసుకున్నారు.

## 13 న స్పందన కార్యక్రమం

**ఏలూరు**



ఏలూరు జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం కలిదిండి మండల కేంద్రమైన కలిదిండి నందలి శ్రీ కళ్యాణి ఫంక్షన్ హాల్ లో ఫిబ్రవరి 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా అధికారులు అందరూ కలిదిండి స్పందన కార్యక్రమం లో పాల్గొంటారని ఆయన అన్నారు. అదేవిధంగా జిల్లాలోని అన్ని డివిజనల్ కార్యాలయాలు, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాలల్లోను 'స్పందన' కార్యక్రమం ఫిబ్రవరి 13వ తేదీ సోమవారం ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా నిర్వహించబడుతుందన్నారు. ఫిర్యాదుదారులు తప్పనిసరిగా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్కు తప్పనిసరిగా ధరించి సామాజిక దూరం పాటించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మండలి డిప్యూటీ చైర్మన్ పదవికి బండ ప్రకాష్ నామినేషన్ దాఖలు



శాసనమండలి డిప్యూటీ చైర్మన్ పదవికి ఎమ్మెల్సీ బండ ప్రకాష్ శనివారం నామినేషన్ దాఖలు చేసారు. సంబంధిత పత్రాలను కార్యదర్శి నరసింహ చార్యులకు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, త్రులు కెటిఆర్,హరీష్ రావు,ఎర్రబెల్లి దయాకర్ రావు,సత్యవతి రాథోడ్, మహమూద్ అలీ లతో కలిసి అయన సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మధుసూదనచారి,వి.జి గౌడ్,తాత మధు,ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్,బిఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజాసింగ్ వ్యతిరేకంగా ఫ్లెక్సీల కలకలం

**హైదరాబాద్**

శనివారం నాడు గోషా మహల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజా సింగ్ కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు వెలిసాయి. 1000 కోట్ల సవాల్ ను బిఆర్ ఎస్ నాయకుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ విసిరారు. గోశామహల్ లోని కోఠి, అబిడ్స్, ఎంజె మార్కెట్, సిబిఎస్ , జుమెరాత్ బజార్ ప్రధాన చౌరస్తా లలో ఫ్లెక్సీ లు ఏర్పాటు చేసారు. రాజసింగ్.. 1000 పొర్లు దండాలు పెట్టి.. 1000 కోట్లు పంచినా ఓట్లు వేయరు. రాజా సింగ్ 9 ఏళ్ల లో గోశామహల్ నియోజకవర్గం లో ఏం అభివృద్ధి చేసారో చెప్పాలి. హిందుత్వం, మతం పేరును అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూన్నాడని ఆరోపించారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే స్పీచ్ ఇస్తారు. వాటిని సోషల్ మీడియాలో వైరల్ చేస్తూ.. రాజకీయ పబ్బం గడుపుతున్నారు. రాబోయే ఎన్నికల్లో గోశామహల్ ప్రజలు రాజసింగ్ ను ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారు. ప్రజల సమస్యల కోసం.. ఎమ్మెల్యే రాజాసింగ్ ఎన్నడూ అందుబాటులో ఉండడని అయన ఆరోపించారు.

## గొల్లప్రోలు లో దళిత గర్జన

**గొల్లప్రోలు**

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గత తెలుగుదేశం ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ ఈ వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి,తీరని అన్యాయం చేసిందని గొల్లప్రోలు మాజీ జడ్పీటీసీ మడికి ప్రసాద్ ఆరోపించారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాజీ ఎమ్మెల్యే వర్మ సూచన మేరకు గొల్లప్రోలు మండలం ఏకే మల్లవరం,ఏపీ మల్లవరం తదితర గ్రామాల్లో దళిత గర్జన కార్యక్రమం నిర్వహించారు.మాజీ జడ్పీటీసీ మడికి ప్రసాద్ ఎస్సీ సెల్ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి దళితులకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అన్యాయాన్ని వివరిస్తూ కరపత్రాలు పంచారు ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ మడికి ప్రసాద్ మీడియాతో మాట్లాడారు

# సచివాలయ ప్రారంభం వాయిదా

**హైదరాబాద్ :**



తెలంగాణ సచివాలయం ప్రారంభోత్సవం వాయిదా పడింది. తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడినట్టు తెలుస్తోంది. తెలంగాణా రాష్ట్ర కొత్త సచివాలయం నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయి. ఫిబ్రవరి 17న తెలంగాణ సచివాలయాన్ని ప్రారంభించాలని ప్రభుత్వ భావించింది. దీని కోసం భారీ ఏర్పాట్లను తెలంగాణ ప్రభుత్వం చేస్తోంది. కానీ ఇంతలో ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. దీంతో ఈ ప్రారంభోత్సవం వాయిదా వేస్తున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. కొత్త తేదీని త్వరలోనే ప్రకటిస్తామని వెల్లడించింది. సిఎం కేసిఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17న నూతన సచివాలయం ప్రారంభోత్సవాన్ని ఘనంగా చేయాలని తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేసింది. ఆ సమయానికి దాదాపు అన్ని పనులు పూర్తి చేసేలా అధికారులు పనులను పరుగులు పెట్టిస్తున్నారు. ఎన్నో ప్రత్యేకతలు, మరెన్నో ఆకర్షణలతో నూతన సచివాలయం నిర్మాణం జరుగుతోంది. జూన్ 27వ తేది 2019న నూతన సచివాలయానికి సీఎం కేసీఆర్ భూమి పూజ చేశారు. నాలుగేళ్ల వ్యవధిలోపే ప్రస్తుతం నిర్మాణం పనులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి తలమానికంగా నిలిచే ఈ సచివాలయం రూ. 610 కోట్ల రూపాయల వ్యయంతో రూపుదిద్దుకుంటోంది.వాస్తవానికి ఈ ఏడాది జనవరి 18న ఈ నూతన సచివాలయాన్ని ప్రారంభించాలని భావించినప్పటికీ పనులు పెండింగ్ లో ఉండటంతో సచివాలయ ప్రరంభాన్ని ఫిబ్రవరి 17కు వాయిదా వేశారు. కొత్త సచివాలయానికి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేరును ఇప్పటికే ప్రభుత్వం ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలంగాణా సచివాలయం మరి కొద్ది రోజుల్లోనే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింభించేలా వైభవంగా ప్రారంభం కానుంది. తెలంగాణ కొత్త సచివాలయ ప్రారంభ వేడుకలు అన్ని నియోజకవర్గాల్లోనూ నిర్వహించాలని నిర్ణయించారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా సచివాలయానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రతి నియోజక వర్గంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. తెలంగాణ సాంస్కృతిక వైభవం కళ్లకు కట్టేలా సచివాలయాన్ని నిర్మించి.. అంబేద్కర్ పేరు పెట్టినందున ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. సచివాలయ ప్రారంభ అనంతరం పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే బహిరంగ సభకు ప్రతి నియోజకవర్గం నుంచి 10 వేల మంది హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. జన సమీకరణ కోసం ఈ నెల 13 న గ్రేటర్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని సూచించారు. ఇతర జిల్లాలకు చెందిన సీనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను ప్రతి నియోజకవర్గానికి ఇంచార్జిలుగా నియమిస్తామని..ఇంచార్జిలు 13 నుంచి 17 వరకు వారికి కేటాయించిన నియోజకవర్గాల్లోనే ఉండి పర్యవేక్షిస్తారని తెలిపారు. సచివాలయ ప్రారంభోత్సవం, పరేడ్ గ్రౌండ్ సభను అందరు కలిసికట్టుగా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 150-200 ఏండ్ల వరకు చెక్కుచెదరకుండా ఉండేలా సెక్రటేరియట్ ను నిర్మించారు. 20 ఎకరాల సువిశాలమైన స్థలంలో రూ.617 కోట్లతో గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్ పద్ధతిలో సచివాలయ నిర్మాణపనులు చేపట్టారు. భవనంలోకి సహజమైన గాలి, వెలుతురు వచ్చేలా డిజైన్ చేశారు. ఆరు అంతస్తుల్లో పాలనా విభాగాలు ఉండనున్నాయి. ఆరో అంతస్తులో సీఎం కార్యాలయంతోపాటు మంత్రివర్గ సమావేశ మందిరం, మరో పెద్ద హాల్ ఉంటాయి. ఇక బిల్డింగ్‌లోని రెండో అంతస్తు నుంచి మంత్రుల ఆఫీసులు ఉంటాయి. ఫస్ట్, సెకండ్ ఫ్లోర్‌లో సాధారణ పరిపాలనా శాఖ, ఆర్థిక శాఖ కార్యాలయాలు ఉంటాయి. విశాలమైన స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి, మంత్రులు, అధికారులు, సిబ్బందికి వేర్వేరుగా పార్కింగ్ ఉంటుంది.

## శ్రీశైలం పాదయాత్రికులకు ఉచిత అన్నదాన కార్యక్రమం

**నందికొట్కూరు**



మహా శివరాత్రి సందర్భంగా శ్రీశైలానికి కాలినడకన వెళుతున్న శివ స్వాములకు, పాదయాత్రికులకు యూకేఆర్ యూత్ ఆధ్వర్యంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నందికొట్కూరు పట్టణంలో ఎన్టీఆర్ జలాశయం సమీపంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాని వైసీపీ నాయకులు కౌన్సిలర్ ఉండవల్లి ధర్మా రెడ్డి, బ్రాహ్మణ కొట్కూరు వైసీపీ యువ నాయకులు బిజ్జుల ఉదయ్ కిరణ్ రెడ్డి, పగిడ్యాల వైసీపీ నాయకులు గంగిరెడ్డి ఉదయ్ కిరణ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహకారంతో యూకేఆర్ యూత్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. శనివారం నుండి 15 వ తేదీ బుధవారం వరకు ఐదు రోజుల పాటు శ్రీశైలానికి కాలినడకన వెళ్ళే భక్తులకు, శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో యూకేఆర్ యూత్ సభ్యులు రాజేష్, బోరింగ్ మద్దిలేటి, విజయ భాస్కర్, కిరణ్, తిరుమలేష్, రవి, వెంకటేశ్వర్లు, మధు, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

## మా నమ్మకం నువ్వే జగన్

**విశాఖపట్నం**

జగనన్న సచివాలయం కన్వీనర్స్, గృహ సారధులు (జేసీయస్) శిక్షణా కార్యక్రమం జగదాంబ జంక్షన్, అంబికాబాగ్ కల్యాణ మండపంలో జరిగింది. ముఖ్య అతిధిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసన సభ్యుడు వాసుపల్లి గణేష్ కుమార్ గారు పాల్గొన్నారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేపట్టే ప్రతీ కార్యక్రమం ప్రతీ కుటుంభానికి తెలియచేసే బాధ్యత ప్రతీ ఒక్క గృహసారధి, సచివాలయం కన్వీనర్, వాలంటీర్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు అందరిపై వుందని అన్నారు.
అనేక సమస్యలను ఎదురొడ్డి పార్టీ అధినేత వైయస్ జగన్ అనేకానేక వడిదుడుకులు ఎదుర్కొని ప్రతిపక్ష నేతగా ఆనాడు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ప్రజా సంకల్ప పాద యాత్ర ద్వారా 3648 కిలోమీటర్లు నడిచారు. ఎన్నికల్లో విజయం సాధించగానే అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి అన్న ధేయంతో వాలంటీర్, సచివాలయం వ్యవస్థ ఏర్పాటు చేసి వాటి ద్వారా రాష్ట్రంలో అర్హులు అయిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చర్యలు తీసుకున్న ఏకైక ముఖ్యమంత్రి మన జగన్ ఎమ్మెల్యే తెలిపారు.
వాలంటీర్లు, నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కృషి చేసి వచ్చే 2024 సాదారణ ఎన్నికల్లో మళ్లీ సీఎం వైయస్ జగన్ గారు గెలుపే లక్ష్యంగా పని చేయాలి అని అందరికీ పిలుపు ఇచ్చారు. అలానే మన నియోజకవర్గంలో అందరినీ కలుపుకొని ఒక్కతాటిపై నడిపించి ప్రజందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేస్తూ పార్టీని ప్రజల్లో మరింత చేరువ చేసే గొప్ప నాయకత్వం కలిగిన ఎమ్మెల్యే వాసుపల్లి గారు ఈ నియోజకవర్గంలో ఉండటం ఈ ప్రాంత ప్రజల అదృష్టం అని తెలిపారు. కావున ఎమ్మెల్యే గారిని వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించి వైయస్ జగన్ గారిని మళ్లీ సీఎం గా గెలిపించుకోవాలని అందుకు మీరంతా కలిసి బాధ్యత తీసుకోవాలి అని మీ అందరితో కలిసి తాను పని చేసి వచ్చే ఎన్నికల్లో మన పార్టీ ఘన విజయం సాధించకోవడం కొరకు కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపు ఇచ్చారు.

# అక్కరకు వస్తున్న వ్యవసాయ డ్రోన్లు

**రంగారెడ్డి :**

వ్యవసాయ డ్రోన్లు సాగులో సాంకేతికతకు బాటలు వేస్తున్నాయి. రైతులు ఎదుర్కొంటున్న కూలీల కొరత తీర్చేందుకు.. వీటి వినియోగం ఓ పరిష్కారంగా కనిపిస్తోంది. కొందరు యువకులు అంకుర సంస్థలు ఏర్పాటు చేసి డ్రోన్లను రైతులకు చేరువ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాలు దీనిపై పరిశోధనలు నిర్వహిస్తున్నాయి. వెరసి పంట చేలల్లో డ్రోన్ల వినియోగం భవిష్యత్తులో ఉపాధి అవకాశల్ని పెంచనుందని నిపుణులు భావిస్తున్నారు. గురువారం గరుడ ఏరోస్పేస్ డ్రోన్ కంపెనీ మేడ్చల్ జిల్లాలోని తుర్కపల్లి గ్రామంలో రాజేందర్‌రెడ్డి అనే రైతు పొలంలో ప్రయోగత్మకంగా క్యాప్సీకం, టమాట పంటలపై డ్రోన్ ద్వారా పోషక ద్రవణాన్ని పిచికారీ చేశారు. డ్రోన్‌తో రసాయనాలు పిచికారీ చేయడం, డ్రోన్ వల్ల కలిగే ప్రయోజనాలను జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమల శాఖ జిల్లా అధికారి నీరజగాంధీ, మండల అధికారి రేణుకలు పరిశీలించారు. ఇంతకీ డ్రోన్లతో ఉపయోగాలు ఏమిటీ? ఎన్ని రకాలుగా వీటిని వినియోగించవచ్చు? ఏ తరహా పంటలకు అనుకూలం, డ్రోన్ల విస్తృతికి ఉన్న అడ్డకులేంటి.. ప్రభుత్వాలు ఏం చేస్తే బాగుంటుందనే తెలుసుకుందాం.ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయం తీరు మారుతున్నది. కొన్నేళ్ల నుంచి యంత్రాల వాడకం బాగా పెరిగింది. వాటితోపాటు సాంకేతిక పరిజ్ఞానం వాడకం తప్పనిసరిగా మారింది. కూలీల కొరత రైతులకు ప్రధాన సమస్యగా మారిన తరుణంలో దాన్ని అధిగమించేందుకు ఉన్న అవకాశాలపై అందరూ దృష్టి పెడుతున్నారు. ఈ క్రమంలో దూసుకు వచ్చిందే డ్రోన్ల వినియోగం. మొదట్లో రక్షణ రంగంలో ఉన్న డ్రోన్ల వినియోగం ఆ తర్వాత ఇతర రంగాలకు విస్తరించింది. వ్యవసాయంలో డ్రోన్ వాడకంలో జపాన్, చైనా, ముందుండగా, ఇటీవల కాలంలో ఇతర దేశాల్లోనూ ఈ సాంకేతిక యాంత్రిక యంత్రాలను విరివిగా వాడుతున్నారు. ఈ క్రమంలోనే మన భారత్ దేశంలోనూ డ్రోన్ల వాడకంపై ప్రయోగాలు జరుగుతున్నాయి.వ్యవసాయ రంగంలో డ్రోన్ల వాడకాన్ని ప్రోత్సహించేందుకు కేంద్రం ప్రత్యేక రాయితీలను కల్పిస్తోంది. ఒక్కో డ్రోన్ ఖరీదు రూ. 5.5 లక్షలు. అగ్రి ఇన్ఫ్ స్ట్రక్చరీ పథకం కింద రైతులు కేవలం 10 శాతం డబ్బులు చెల్లించినట్లయితే 90 శాతం డబ్బులు బ్యాంక్ రుణాలను అందజేస్తాయి. ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్(ఎస్పీవో)లు 75 శాతం రాయితీ, అగ్రికల్చరల్ గ్రాడ్యుయేట్లు 50 శాతం రాయితీ పొందవచ్చు. అదేవిధంగా సబ్ మిషన్ ఆన్ అగ్రికల్చర్ మోకానిజైషన్ స్కీం(ఎస్ఎంఏఎం) కింద 40 శాతం రాయితీ పొందే అవకాశం ఉంది. అంతేకాకుండా రుణంలో వడ్డీపైన 3 శాతం సబ్సీడిని కూడా పొందవచ్చు.ప్రధానంగా పురుగుల మందుల పిచికారీ, ఎరువులు, విత్తనాలు వెదజల్లేందుకు వీటిని వినియోగిస్తున్నారు. పురుగుల మందుల పిచికారీలో డ్రోన్ల వినియోగం మంచి ఫలితాలనిస్తోంది. వరిసాగు చేసే రైతులు దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నారు. బురదలో దిగి సాధారణ స్ప్రేయర్లతో మందుల పిచికారీ పెద్ద ప్రయాసే. చాలామంది తేళ్లు, పాము కాట్ల బారిన పడుతున్నారు. అలాగే ఎత్తులో పెరిగే పంటలకు సంబంధించి పిచికారీ కష్టమైన పని. మొక్క జొన్నతోపాటు పండ్ల తోటల్లో ఈ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి వాటికి డ్రోన్లు పరిష్కారం చూపుతాయంటున్నారు నిపుణులు.డ్రోన్ల వాడకంతో సమయం బాగా కలిసోస్తున్నది.. ఎకరా పొలానికి 5 నుంచి 6 నిమిషాల్లో స్ప్రేయింగ్ పూర్తవుతుంది. మాములు స్ప్రేయర్లతో గంట నుంచి 2 గంటల సమయం పడుతున్నది. పంటకు తెగులు వచ్చినప్పుడు ప్రాథమిక దశలోనే పిచికారీ చేయాల్సి ఉంటుంది. అలాంటి సమయంలో కూలీలు దొరక్క పిచికారీ ఆలస్యమైతే పంట పాడైపోతుంది. ఒకవేళ డ్రోన్లను వినియోగిస్తే ఇబ్బంది తప్పుతుంది. పురుగు మందులు ఆదా చేయవచ్చు. సాధారణ స్ప్రేయర్ల పద్దతుల కంటే 30 నుంచి 40 శాతం మేర తగ్గించి స్ప్రే చేసినా మంచి ఫలితాలు వస్తుంటాయని అధికారులు పేర్కొంటున్నారు. పురుగు మందులు పిచికారీతో రైతులకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు కూడా తప్పుతాయని పేర్కొన్నారు.డ్రోన్ల వాడకం వల్ల రైతులకు మేలు జరుగుతుంది. కేవలం ఒక్క మనిషి రిమోట్ సహాయంతో ఆపరేట్ చేయడం ద్వారా పంటపైన స్ప్రే చేయవచ్చు. డ్రోన్‌కు అమర్చబడిన ఫర్టిలైజర్/ కెమికల్ ట్యాంక్ 3 రకాల కెపాసిటీలో ఉంటాయి. కనిష్టంగా 10 లీటర్ల నుంచి 16 లీటర్లు, గరిష్ఠంగా 25 లీటర్ల ట్యాంక్ అమర్చుకోవచ్చు. డ్రోన్ ద్వారా ఒక ఎకరానికి కేవలం 8 నిమిషాల్లో మందులు పిచికారీ చేయవచ్చు. మ్యాన్యువల్ స్ప్రేయర్‌తో 300 లీటర్ల పోషక ద్రావణం అవసరమైతే, డ్రోన్ ద్వారా 10 లీటర్లు మాత్రమే సరిపోతుంది. దీనివల్ల కూలీల కొరతను అధిగమించడమే కాకుండా, కెమికల్ ఖర్చులను కూడా ఆదా చేసుకోవచ్చు. డ్రోన్లను 3 మీటర్ల ఎత్తు నుంచి 15 మీటర్ల ఎత్తు వరకు వాడవచ్చు.

## విద్యుత్ ఆల్ టైం రికార్డు...

**హైదరాబాద్ :**

రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. రాష్ట్ర చరిత్రలో ఈ శుక్రవారం విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకుంది. సాయంత్రం 4.08 గంటలకు 14,169 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. దీంతో కరెంట్ చుక్కలను తాకుతుంది.తెలంగాణలో విద్యుత్ ఆల్ టైం రికార్డ్ సృష్టించింది. రాష్ట్రంలో నిన్నటి కంటే ఇవాళ అత్యధిక విద్యుత్ డిమాండ్ అమాంతంగా పెరిగింది. ఉదయం 10 గంటల వరకు 14350 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమైదుకాగా.. నిన్న సాయంత్రం 4గంటల వరకు 14169 గా నమోదైంది. గత ఏడాది ఇదే రోజున 11420 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదుకాగా.. మే నెల వరకు 15000 మెగావాట్ల వరకు చేరే అవకాశం వుందని విశ్వసనీయ సమాచారం. ఇంకా వేసవికాలం మొదలుకాకముందే.. విద్యుత్తు వాడకం చుక్కలను తాకుతోంది. తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే అత్యధికంగా శుక్రవారం సాయంత్రం 4.08 గంటలకు 14,169 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదైంది. గతేడాది ఫిబ్రవరి 10న కేవలం 11,822 మెగావాట్ల డిమాండ్ మాత్రమే ఉంది.గతంలో అత్యధిక రోజువారీ వినియోగం 2022 మార్చి 29న 14,167 మెగావాట్లు నమోదుకాగా.. తాజా ఈరికార్డు బద్దలైంది. యాసంగి పంటల సాగు విస్తీర్ణం విపరీతంగా పెరగడంతో వ్యవసాయ బోరుబావుల వినియోగం పెరుగుతోందని, డిమాండ్ శిఖరాగ్రానికి చేరుతోందని విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కమ్‌లు) వెల్లడించాయి. కొద్దిరోజులుగా వ్యవసాయ బోర్లకు 10 గంటల్లో త్రీఫేజ్ కరెంటు ఇస్తున్నారు. శుక్రవారం నుంచి 12 గంటల నుంచి సరఫరా పెరగడంతో డిమాండ్ కూడా పెరుగుతోంది. శనివారం నుంచి వ్యవసాయ బోర్లకు 24 గంటల త్రీఫేజ్ సరఫరా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గరిష్టంగా 15 వేల మెగావాట్లకు మించి డిమాండ్ ఉండవచ్చని డిస్కమ్ లు అంచనా వేస్తున్నాయి.

# ముఖ్యమంత్రి జగన్ కు ఋణపడి వుంటాం..

### - ఏపీ నాయి బ్రహ్మణ సంక్షేమ సంఘం

**కడప**

ఆంధ్ర ప్రదేశ్ లో వున్న హిందూ దేవాలయాలలో నియమించే పాలక మండలిలో నాయి బ్రాహ్మణులకు పాలక మండలి సభ్యులుగా నియమించాలని జీఓ 50 ను విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి నాయి బ్రాహ్మణులు ఋణ పడి వుంటారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పత్తూరు గురు స్వామి, కార్యదర్శి ఆదినారాయణ, కోశాధికారి రాణా ప్రతాప్ లు తెలిపారు. నగరంలోని సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాయి బ్రహ్మణ సంక్షేమ సంఘం కులములో ఉన్న వృత్తి విభాగము, వాయిద్య విభాగము, ధన్వంతరీ విభాగము మరియు ఉద్యోగ విభాగములోని సంఘ సభ్యులతో ఏర్పడి సమాజములోని అన్ని వర్గాల వారికి వృత్తి పరంగా, శుభ, అశుభ కార్యములకు సంబందించి వాయిద్య పరంగా, ఆరోగ్య పరిస్థితుల రీత్యా ధన్వంతరీ విధాన సభ్యులతో సేవలు అందించుతూ, మరియు అందులకు సహకరించు చున్న ఉద్యోగ సోదరులతో కలిసి ఉన్న, వెనుకబడిన వర్గాలలోని ఏకైక కులము,వృత్తి, వాయిద్య, ధన్వంతరీ మరియు ఉద్యోగ సోదరులతో కలిసి ఉన్న ఈ కులము సమాజములో నైతికంగా ఆధరణ ఉన్నా, ప్రోత్సాహములేక, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన కులమన్నారు. అదే విధంగా వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో గుర్తించి ఎన్నికలలో అమలు పరచి అధికారములోకి వచ్చిన తరువాత మెడమ తిప్పక, చెప్పిన విషయాలు అమలు పరచి తిరుగులేని ప్రజా నాయకుడిగా, గత స్వాతంత్ర్యము వచ్చి 75 సం?ల కాలములో యే ముఖ్యమంత్రి చేయని, అమలు పరచని ప్రయోజనాలను బి.సిలతో పాటు నాయి బ్రాహ్మణులకు వుపయోగపడు ప్రయోజనాలను అమలు పరచి చిన్న వయస్సులోనే ఎంతో అనుభవం ఉన్న ముఖ్యమంత్రి గా ప్రాచుర్యం పొందరన్నారు. అంతేగాక నాయిబ్రహ్మణులకు అదనంగా బార్బర్ షాపులకు 150 యూనిట్లు ఉచిత విద్యుత్, జగనన్న చేదోడు పథకాలలో 10 వేలు ఉచితంగా ఇవ్వడం, వాయిద్య కాళాకారులకు గుర్తింపు కార్డులు మంజూరు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని రాబోయే ఎన్నికలలో అత్యంత పూర్తి మేజారిటీతో గెలుపించుకోవాలని పై సంఘములోని వృత్తి వాయిద్య దన్వంతరీ మరియు ఉద్యోగ సోదరులు ముక్త కంఠముతో సమాజములోని అన్ని వర్గాల వారికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు గంగాధరుడు, చెన్నప్ప, రంగయ్య, వెంకట రత్నం, రమణయ్య, రామ స్వామి, వెంకట సుబ్బయ్య, గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## భారత్ కు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్



కిడ్నీ మార్పిడి చేయించుకున్న బీహార్ మాజీ సీఎం, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ శనివారం ఇంటికి చేరుకోనున్నారు. లాలూ ప్రసాద్‌కు ఆయన కుమార్తె రోహిణి ఆచార్య కిడ్నీ దానం చేసిన సంగతి తెలిసిందే. తన తండ్రి ఇండియాకు వస్తున్నప్పుడు ఆయన ఆరోగ్యం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రోహిణి ట్విట్టర్‌లో వెల్లడించింది. నాన్నపై మీ ప్రేమకు హద్దులు లేవని తెలుసు. మా నాన్న ఇండియా వచ్చిన తర్వాత ఎవరైనా కలవాలనుకుంటే మాస్క్ ధరించి ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలని కోరింది. మరో ట్వీట్‌లో ఎవరినైనా కలవాలన్నా అందరూ మాస్క్ ధరించాల్సిందేనని వైద్యులు చెప్పారని, తండ్రని ఎవరినైనా కలిసినప్పుడు మాస్క్ కూడా ధరించాలని తెలిపింది. ఈ మేరకు వైద్యులు సలహా ఇచ్చారని కూతురు రోహిణి ట్వీట్ చేశారు. తన తండ్రి ఎలాంటి ఇన్ఫెక్షన్ బారిన పడకుండా జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరాన్ని ఆమె తెలియజేశారు. గతేడాది డిసెంబర్ 5న సింగపూర్ వైద్యులు లాలూకి కిడ్నీ మార్పిడిని విజయవంతంగా నిర్వహించిన సంగతి తెలిసిందే. రెండు కిడ్నీల పనితీరు పూర్తిగా దెబ్బతినడంతో మరో మార్గం లేక కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేశారు. రోహిణి ఆచార్యకు తన తండ్రిపై ఉన్న ప్రేమను కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కొనియాడారు. ఆడపిల్లలందరూ రోహిణిలా ఉండాలి. నువ్వంటే గర్వంగా ఉంది. భవిష్యత్ తరాలకు మీరే ఆదర్శం” అని గిరిరాజ్ సింగ్ ట్వీట్ చేశారు.

## ఎంపి కవిత, రెడ్యా నాయక్ లపై బలరాం నాయక్ మండిపాటు

**ఇల్లందు**

మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ ఎంపి కవిత, రెడ్యా నాయక్ లపై మండిపడ్డారు. ఎంపీ కవిత, రెడ్యానాయక్ పై రేవంత్ రెడ్డి కొత్తగా సృష్టించి చెప్పింది కాదు. ఈ విషయంపై ఇప్పటికే మీడియా కోడై కూసింది. రెడ్యా నాయక్ కు సర్పంచ్ నుంచి మంత్రి వరకు అవకాశం కల్పించింది. ఇంత చేసిన తల్లి లాంటి పార్టీని కష్టకాలంలో వదిలి వెళ్లారు. పీసీసీ అధ్యక్షుడిపై రెడ్యా నాయక్ విమర్శలు చేయడం సరైంది కాదు. రెడ్యానాయక్ సంస్కారవంతంగా మాట్లాడటం నేర్చుకోవాలి. మళ్లీ కాంగ్రెస్ పార్టీపై, రేవంత్ రెడ్డిపై వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు. రెడ్యా నాయక్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని అన్నారు.

## శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం వార్షిక మహాసభలు

**పిఠాపురం**

గురువు బోధించే ఆధ్యాత్మికతత్త్వం,తాత్త్విక జ్ఞానం ద్వారా మానవుడు అరిషడ్వార్గాలను జయించి,ఉత్తమమైన జీవితాన్ని పొందగలడని పిఠాపురం శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఉద్బోధించారు. పిఠాపురం-కాకినాడ రోడ్లో గల శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమంలో శ్రీ విశ్వవిజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం 95 వార్షిక మహాసభలు రెండోరోజుకూడా ఘనంగా కొనసాగాయి. ఈ సభలకు దేశం నలుమూలల నుండే కాకుండా ఇతర దేశాల నుండికూడా అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి,పీఠాధిపతి డాక్టర్ ఉమర్ అలీషా ఆశీర్వచనాలు తీసుకున్నారు. కాగా.,95వ వార్షిక మహాసభలనుద్దేశించి డాక్టర్ ఉమర్ అలీషా ప్రసంగించారు.

## పేదల కోసం పోరాటానికి సిద్ధం

**విశాఖపట్నం**

విశాఖ జిల్లా పెందుర్తి నియోజక వర్గంలో శరగడం చిన అప్పలనాయు డు ను వై.సి.పి.పార్టీ నుండి సస్పెండ్ చేసిన తరువాత ఈ రోజు పెందుర్తి ఎమ్మార్వో కార్యాలయాన్ని ముందు పలువురు బాధితులతో ప్రత్యక్షమ య్యారు. పేద ప్రజల కోసం న్యాయ పోరాటం చెయ్యడానికయిన సిద్ధమం టున్నారు. పెందుర్తి నియోజక వర్గంలో రాతి చెరువు, ఏకలవ్య కాలనీ లో నివాసముంటున్న పేదల ఇళ్లను తొలగిస్తామని నోటీసు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు.

## శ్రీశైలం, బ్రహ్మగుండం కు స్పెషల్ బస్సులు

**డోన్**

శ్రీశైలం, బ్రహ్మగుండంకు మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా డోన్ డిపో నుండి శ్రీశైలం మరియు బ్రహ్మగుండం శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడపబడును అనీ డోన్ ఆర్టీసీ డిపో మేనేజర్ శశి భూషణ్ తెలిపారు, స్థానిక ఆర్టీసీ డిపోలో శనివారం ఉదయం మాట్లాడుతూ శ్రీశైలానికి దాదాపుగా 20 బస్సులు మరియు బ్రహ్మగుండంకు 10 బస్సులు నడుపుటకు ఏర్పాట్లు చేసాం,బస్సు చార్జీలు డోన్ నుండి శ్రీశైలం చార్జీ 430 రూపాయిలు, కర్నూలు నుండి శ్రీశైలం చార్జీ 350 రూపాయిలు, కర్నూల్ నుండి వెంకటాపురం చార్జీ 150 రూపాయలు ,డీజిల్ రేట్లు పెరిగిన కూడా, పోయిన సంవత్సరపు పాత చార్జీలనే నిర్ణయించడం జరిగింది, అదేవిధంగా శ్రీశైలం వెళ్లే భక్తులు శ్రీశైలంకు రిజర్వేషన్ చేసుకునే సమయంలోనే, రిజర్వేషన్ టికెట్ తో పాటుగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం టికెట్లు పొందుటకు తేదీ 11.02.2023 నుండి అవకాశం కల్పించడం జరిగింది,దీనిలో భాగంగా అతి శీఘ్ర దర్శనం, సీఘ్రదర్శనం టికెట్లు జారీ చేయబడును, త్వరలో స్పర్శ దర్శనం టికెట్లు కూడా జారీ చేయబడతాయి, కావున భక్తాదులు ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవలసినదిగా కోరడమైనది అనీ డిపో మేనేజర్ శశి భూషణ్ తెలిపారు.

## కోరమండల్ చే నిత్యవసర సరుకులు పంపిణీ

**కాకినాడ**

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ తమ క్లబ్బు అధ్యక్షురాలు వెంకట దుర్గావతి సూచనల మేరకు ప్రతి నెల రెండో శనివారం ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నామన్నారు. ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ త్యాగాన్ని మించిన ధనం, దానాన్ని మించిన గుణం లోకంలో లేదన్నారు. ఆ దిశగా కోరమండల్ మహిళా క్లబ్ పలు సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమని అన్నారు. సమాజ సేవను సామాజిక బాధ్యతగా చేపట్టి ఇటీవల గైగోలపాడు జిల్లా పరిషత్ పాఠశాలకు సీలింగ్ ఫ్యాన్ లను కూడా పంపిణీ చేయడం అభినందనీయమని పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి సృజన, అంజుమ్, రేలంగి బాపిరాజు, అడబాల రత్న ప్రసాద్ ,చింతపల్లి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## 2024 నాటికి 250 ఆఫ్ షోర్ రిసోర్సెస్‌తో టీఎస్క్యుఎస్ విస్తరణ

**హైదరాబాద్,**

తమ టాలెంట్ స్ట్రాటజీలో భాగంగా మరియు యుఎస్‌లో వృద్ధి చెందుతున్న వ్యాపారానికి మద్దతు అందిస్తూ , డల్లాస్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తోన్న సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ సేవల సంస్థ టీఎస్క్యుఎస్ ఇంక్, తమ హైదరాబాద్ ఆఫ్‌షోర్ కేంద్రంలో 15 మంది ఫ్రెష్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను ఉద్యోగాలలో నియమించుకున్నట్లు వెల్లడించింది. ఔత్సాహిక టెకీలతో కూడిన బృందం ప్రారంభించిన ఈ సంస్థకు అపూర్వమైన ఐటీ అనుభవం ఉంది. పలు ఇంప్లిమెంటేషన్స్‌పై మరియు విభిన్నమైన డొమైన్స్‌లో పనిచేస్తోన్న టీఎస్క్యుఎస్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ లైఫ్‌సైకిల్‌లో క్వాలిటీ ఇంజినీరింగ్ ప్రాముఖ్యతను గుర్తించింది మరియు సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ టూల్స్‌ను సైతం గుర్తించింది. ఇవి క్లయింట్స్ అత్యుత్తమ నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అతి తక్కువ ధరలకు అందించేందుకు సహాయపడతాయి అని టీఎస్క్యుఎస్ ఇంక్ వైస్ ప్రెసిడెంట్ (క్వాలిటీ ఇంజినీరింగ్) శ్రీధర్ బొజ్జా అన్నారు."టీఎస్క్యుఎస్ ఇంక్ పలువురు యువ ఇంజినీర్లను గుర్తించడంతో పాటుగా వారికి అవసరమైన టూల్స్‌పై శిక్షణ అందించి, యుఎస్‌లోని ప్రాజెక్టులలో నియమించింది. ఇప్పటికే చక్కటి ఫలితాలనూ పొందుతుంది. ప్రస్తుత ద్రవ్యోల్బణం, క్లయింట్స్ బడ్జెట్‌ను పరిగణలోకి తీసుకుని, భారతదేశంలో కూడా అదే తరహా టాలెంట్ వ్యూహం ప్రతిబింబించనున్నాము" అని శ్రీధర్ అన్నారు. సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ బృందాలను నాణ్యమైన ఇంజినీరింగ్ బృందాలుగా మార్చడం ద్వారా సాఫ్ట్‌వేర్ డెలివరీ లైఫ్ సైకిల్ వ్యాప్తంగా తమ నైపుణ్యం మరియు సమస్యా పూరణ అనుభవాన్ని పొందుపం చాలనే లక్ష్యంతో , తగ్గించబడిన సమయం, వ్యయాల వద్ద టెస్టింగ్‌ల నకలు తొలగించడం, ఆటోమేషన్ వృద్ధి చేయడం మరియు పునర్వినియోగం చేసేందుకు సంస్థ యొక్క సామర్థ్యం పెంచుకోవాలని టీఎస్క్యుఎస్ ఇంక్ లక్ష్యంగా పెట్టుకుంది."ప్రస్తుత తమ ప్రాజెక్టులతో పాటుగా రాబోతున్న వాటిని పరిగణలోకి తీసుకుంటే మాకు నాణ్యతకు భరోసా అందించే ఇంజినీర్ల అవసరం భారీగా ఉంది. క్యాంపస్ రిక్రూట్‌మెంట్స్‌లో పాల్గొనడంతో పాటుగా పక్క రాష్ట్రాల్లో కూడా మా ఆఫ్‌షోర్ కార్యకలాపాలను విస్తరించాలనుకుంటున్నాము. 2023లో 100కు పైగాఆఫ్‌షోర్ రిసోర్సెస్‌కు విస్తరించాలన్నది మా ఆలోచన. అలాగే 2024 క్యాలెండర్ సంవత్సరాంతానికి ఈ సంఖ్యను 250కు వృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాము" అని శ్రీధర్ అన్నారు .మార్కెట్ శోధన మరియు కన్సల్టింగ్ సంస్థ గ్లోబల్ మార్కెట్ ఇన్‌సైట్స్ (జీఎంఐ) ఉటంకించిన శ్రీధర్ మాట్లాడుతూ గ్లోబల్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ మార్కెట్ ప్రస్తుతం 40 బిలియన్ డాలర్ల మార్కెట్‌గా ఉంది. ఇది 2030 నాటికి 70 బిలియన్ డాలర్లు చేరుకోవచ్చని అంచనా. ఇది సీఏజీఆర్ 6%తో వృద్ధి చెందుతుంది. మరీ ముఖ్యంగా ఆటోమేటింగ్ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రక్రియ కోసం డిమాండ్ పెరుగుతుండటం, నాణ్యత హామీ కోసం చురుగ్గా అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం దోహదపడుతున్నాయన్నారు.

## ఈ రేసింగ్ తో..ప్రజలకు కష్టాలు నిజమే క్షమించండి

**హైదరాబాద్ :**



నగరంలో ఫార్ములా ఈ రేసింగ్ జరుగుతోంది. దీంతో ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. ఖైరతాబాద్, లక్డీకాపూల్, తెలుగుతల్లి ఫ్లై ఓవర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారు. దీనిపై మంత్రి కేటీఆర్ స్పందించారు. ప్రజలకు కష్టాలు నిజమేనని, పెద్ద మనసుతో క్షమించాలని కోరారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా మార్చే క్రమంలో ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలతో హైదరాబాద్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, ప్రజలు పెద్ద మనసుతో తనను క్షమించాలని మంత్రి కేటీఆర్ మరోసారి కోరారు. కాగా ఫార్ములా-ఈ మెయిన్ రేస్‌లో 11 ఆటోమొబైల్ కంపెనీలు, 22 మంది రేసర్లు పాల్గొన్నారు. ఎన్టీఆర్ మార్గ్, సచివాలయం, మింట్ కాంపౌండ్, ఖైరతాబాద్ ఫ్లైఓవర్, తెలుగుతల్లి పరిసర ప్రాంతాలు మూసివేశారు. రేసింగ్ చూసేందుకు 21వేల మందికి సీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ రేసింగ్‌ను తిలకించేందుకు సినీ, క్రికెట్ తారలు, మంత్రులు కేటీఆర్, పువ్వాడ, హీరో రామ్‌చరణ్, క్రికెటర్లు సచిన్ టెండూల్కర్, శికర్ ధావన్, దీపక్ హూడ, చాహల్.. అలాగే ఎంపీలు గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు తదితరులు వచ్చారు.

## క్రీడలు జీవితాంతం ఆరోగ్యాన్ని ఇస్తాయి

**నెల్లూరు**



క్రీడలు జీవితాంతం ఆరోగ్యాన్ని ఇస్తాయని నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. సౌత్ మోపూరులో శనివారం నెల్లూరు రూరల్ నియోజకవర్గ స్థాయి గ్రిగ్ మెమోరియల్ను జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మతో కలిసి ప్రారంభించారు. చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. క్రీడల్లో పాల్గొన్నవారు ఆరోగ్యవంతంగా ఉంటారని, అందుకు తాను కూడా ఒక ఉదాహరణ అని చెప్పారు. తాను చదువుకునే రోజుల్లో క్రీడల్లో ఆసక్తి చూపే వాడినని, జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో కూడా పాల్గొన్నానని గుర్తు చేసుకున్నారు. వారంలో కనీసం 4 రోజులు వ్యాయామం అవసరమని, విద్యార్థులు దానిని పాటించాలని హితవు పలికారు. గ్రిగ్ మెమోరియల్ లో పాల్గొనడానికి వచ్చిన విద్యార్థులు మార్చి ఫాస్ట్ను నిర్వహించారు. క్రీడాజ్యోతిని వెలిగించి క్రీడా ఉత్సవ ప్రారంభ ప్రకటన చేశారు. ఆ తర్వాత గ్రామ సచివాలయాన్ని పరిశీలించి వాలంటీర్లతో కాసేపు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, జడ్పిటిసి మల్లు సుధాకర్ రెడ్డి, స్థానిక నేత పముజల దశరథ రామయ్య, రూరల్ ఎంపీపీ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్లు అవినాష్, నూనె మల్లికార్జున యాదవ్, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ సురేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి స్థానిక ఎంపిటిసిలు, సర్పంచులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తీర్థాల జాతరకు పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు



మహాశివరాత్రి సందర్భంగా జిల్లాలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన్నట్లు పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ తెలిపారు. శనివారం ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. జాతరకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంల ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుడా చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.

నిర్వహుకులు ఆలయ స్వాగత ద్వారం మొదలుకొని గర్భాలయం వరకు క్యూలైన్లు, చలువ పందిళ్లు, పరిసరాలు తిరిగి పరిశీలించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు, పార్కింగ్, ఆర్టీసీ బస్ స్టాప్, తదితర ప్రాంతాల దగ్గర బారికేట్ల ఏర్పాటు పరిశీలించి తగిన సూచనలు చేశారు. వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు.

స్నానపు ఘాట్ , ఇతర ప్రాంతాలలో నిరంతర విద్యుత్ కోసం ట్రాన్స్ఫార్మర్లు, జనరేటర్లు, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండేవిధంగా అధికారులతో సమన్వయం చేసుకొవాలని సూచించారు. భక్తుల వాహనాల పార్కింగ్ కోసం కేటాయించిన స్థలంలో వాహనాలు నిలిపే విధంగా చర్యలు తీసుకొ వాలన్నారు.

## కౌ హగ్ విత్ డ్రా

**ముంబై :**

ఫిబ్రవరి 14వ తేదీన వాలెంటైన్స్ డేకి బదులుగా కౌ హగ్ డే జరుపుకోవాలని కేంద్ర పశు సంక్షేమ శాఖ ఇటీవలే ప్రకటించింది. అప్పటి నుంచి దీనిపై రచ్చ జరుగుతూనే ఉంది. సోషల్ మీడియాలో మీమ్స్ వెల్లువెత్తుతున్నాయి. ఇదేం నిర్ణయం అంటూ కొందరు విమర్శలు చేయగా..మరికొందరు సపోర్ట్ చేశారు. మొత్తానికి మాటల యుద్ధానికి దారి తీసింది. ఇది గమనించిన కేంద్ర పశుసంక్షేమ శాఖ కీలక ప్రకటన చేసింది. కౌ హగ్ డే జరుపుకోవాలన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంటున్నట్టు వెల్లడించింది. కేంద్ర పశుసంక్షేమ శాఖ రెండ్రోజుల క్రితం కీలక ప్రకటన చేసింది. ఫిబ్రవరి 14వ తేదీన ప్రేమికుల దినోత్సవానికి బదులుగా "కౌ హగ్ డే" జరుపుకోవాలని సూచించింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. "భారత దేశ ఆర్థిక వ్యవస్థకు, సంస్కృతికి ఆవులే వెన్నెముక లాంటివి. వాటితోనే మన మనుగడ కొనసాగుతోంది. జీవ వైవిధ్యానికి అవి ప్రతీకలు. అందుకే కామధేను, గోమాత అని రకరకాల పేర్లతో పిలుచుకుంటాం. అమ్మలా మనకు అన్నీ సమకూర్చుతుంది. మానవత్వాన్నీ కాపాడుతుంది. గోమాతను పూజించే వాళ్లందరూ ఫిబ్రవరి 14వ తేదీన కౌ హగ్ డే జరుపుకోండి. గోమాత ప్రాధాన్యతను గుర్తించండి"పాశ్చాత్య సంస్కృతి కారణంగా వేద మంత్రాలు కూడా వినబడకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేసింది కేంద్రం. దేశ సంస్కృతిని కాపాడుకునేందుకు ఇలాంటివి జరుపుకోవాలని సూచించింది. భారతీయులకు, గోవులకు ఉన్న విడదీయలేని అనుబంధాన్ని మరోసారి గుర్తు చేసేందుకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకుందని పశు సంక్షేమ శాఖ లీగల్ అడ్వైజర్ వెల్లడించారు. ఆవుల వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఇది ఉపయోగపడుతుందని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెబెల్స్ బెడద

**విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమవుతున్న అభ్యర్థులకు రాజకీ య పార్టీలు ఊహించని షాక్ ఇస్తు న్నాయి. టక్కెట్టు కేటాయింపు విష యంలో భంగపాటుకు గరవుతున్న నేతలు రెబల్ గా ఎన్నికల బరిలో నిలిస్తున్నారు. టిడిపి నుంచి టిక్కెట్టు వస్తుందని ఆశించిన ఈర్లె శ్రీరామమూ ర్తి రెబల్ గా ఎన్నికల్లో పోటీ చెయ్యా లని నిర్ణయించుకున్నారు. తెలుగుదేశం పార్టీలో సీనియర్ నేతగా కొనసాగుతూ వచ్చిన తనకు రాజకీయ అవకాశాలు రాకుండా య్యన్నపాత్రుడు అడ్డుకు న్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం అన్ని విధాల తనకు పదవులను కల్పించడానికి కృషి చేసిన ప్పటికీ అయ్యన్నపాత్రుడు వ్యక్తిగత కక్షతో పార్టీకి వ్యతిరేక సంకేతకాలు పంపి తన రాజకీయ జీవితంలో ఎటు వంటి పదవులు రాకుండా అడ్డుకున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తాను ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజ కవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. తనకు మొట్టమొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని ఉత్తరాంధ్ర పట్టభ ద్రుల ఓటర్లను అభ్యర్థించారు.

## లోక్ ఆదాలత్ ద్వారా కేసుల పరిష్కారం

**విశాఖపట్నం**

లోక్ అదాలత్ ద్వారా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ గోపి అన్నారు. విశాఖలో పర్యటించిన ఆయ న కోర్టు సమీపంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ సుప్రీంకోర్టు,న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకూ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగు తుందని,ఏళ్లుగా కోర్టుల చుట్టు తిరుగు తూ సమాయాన్ని వృదా చేసుకుంటు న్న ఈ లోక్ అదాలత్ అందిస్తున్న అవకాశాన్ని సద్వినియో గం చేసుకోవాలని రాజీకి వస్తే ప్రయో జనం ఉంటుందని అభిప్రాయపడ్డా రు. జిల్లాలో 79వేల కేసులు పెండింగ్ లో ఉంటే ఈ లోక్ అదాలత్ ద్వారా 20 వేల కేసులకు పైగా పరిష్కరించడం జరిగిందని వివరించారు.

## కలెక్టర్ కార్యాలయలముందు ధర్నా

**విశాఖపట్నం**

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్ ఆఫీసుల వద్ద ఈ నెల 13న ధర్నాలు నిర్వహించనున్నట్టు బీజేపీ ఎ స్సి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పీ చక్రవర్తి చెప్పారు. ఫిబ్రవరి 13న 24 గంటల ధర్నా , నిరా హార దీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎ.పిలో వైసీపీ ప్రభుత్వం 26 పథకాల ను రద్దు చేసిందని, అందుకు నిరసన వ్యక్తం చేయనున్నట్టు పేర్కొన్నారు. మూడేన్నరేళ్ల నుంచి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రుణాలు ఇవ్వడం లేదన్నారు. దీంతో దాదాపు 10 లక్షల మంది ఎస్సీ దళితులు ఇబ్బందుల్లో ఉన్నారు అన్నారు. అన్ని జిల్లాలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయిందన్నారు.

## తప్పిపోయిన చిన్నారి కథ సుఖాంతం

**అనంతపురం**

తప్పిపోయిన 10 ఏళ్ల చిన్నారిని తల్లికి 4వ పట్టణ పోలీసులు అప్పగించారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలో పని చేస్తున్న విజయమ్మ కూతురు వర్ష శనివారం ఉదయం అంగడికి వెళ్తానని చెప్పి తిరిగి రాలేదు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక 4 వ పట్టణ సి.ఐ జాకీర్ హుస్సేన్ వెంటనే స్పందించారు. మూడు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపి గాలించారు. తప్పిపోయిన హర్ష ఆచూకీ కనుగొని తల్లి విజయమ్మకు అప్పజెప్పడంతో ఆనందం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంచి అలవాట్లతోనే మంచి ఆరోగ్యం

**- అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయవద్దు**

**- ఉద్యోగుల అవగాహన కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి**

జీవన విధానంలో ఎదురయ్యే ఆరోగ్య ఇబ్బందులను గుర్తించి వాటిపట్ల అవగాహన కల్పించుకుంటేనే జబ్బుల నుండి రక్షణ కల్పించుకోవచ్చని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి తెలిపారు. శ్వేత ఆధ్వర్యంలో టీటీడీ పురుష ఉద్యోగులకు మూడు రోజుల పాటు నిర్వహించే జీవనశైలి రుగ్మతలపై అవగాహన కార్యక్రమం శనివారం మహతి ఆడిటోరియంలో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈవో ఉద్యోగులనుద్దేశించి మాట్లాడారు. స్థూలకాయం వల్ల షుగర్, గుండె సమస్యలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. రోజుకు 8 గంటల నిద్ర, ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామం, యోగా, ధ్యానం లాంటి అలవాట్లతో ఇలాంటి వ్యాధులు రాకుండా నివారించవచ్చునన్నారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థకు కూడా మంచి సేవలు అందించగలుగుతారని ఈవో చెప్పారు. ఉద్యోగులకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు. జబ్బుల లక్షణాలు కనిపించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. శ్వేత ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జేఈవో , శ్వేత డైరెక్టర్ ను అభినందించారు.

జేఈవో సదా భార్గవి మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రజలు అనేక వ్యాధులతో బాధ పడుతున్నారని అన్నారు. వీటిపట్ల అవగాహన కల్పించడం కోసమే ఉద్యోగులకు మూడురోజుల కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆమె చెప్పారు. వివిధ వ్యాధులకు వైద్యం అందించే ప్రముఖ నిపుణులతో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. దీనివల్ల ఉద్యోగులకు ఎంతో ఉపయోగం లభిస్తుందని ఆమె అభిప్రాయ పడ్డారు. ఉద్యోగులు వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకుని జీవన విధానంలో మార్పులు చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని ఆమె పిలుపు నిచ్చారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ వెంగమ్మ మాట్లాడుతూ, 15 సంవత్సరాల వయసు దాటినప్పటి నుండే వ్యాధుల పట్ల అవగాహన కల్పించుకోవాల్సి ఉందన్నారు. మంచి నిద్ర, ఆహారం,వ్యాయామం వల్ల అనేక వ్యాధులను దూరంగా ఉంచుకోవచ్చన్నారు. గురక వల్ల గుండె, మెదడుకు సంబంధించిన వ్యాధులు వస్తున్నాయన్నారు. వీటిపై అవగాహన కల్పించుకుని ఆచరిస్తే ఆరోగ్యంగా జీవించవచ్చునని ఆమె తెలిపారు. శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమం ద్వారా ఉద్యోగులు అనేక విషయాలపై అవగాహన చేసుకోవచ్చని అన్నారు.ముందుజాగ్రత్త, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వల్ల అనారోగ్యం బారిన పడకుండా రక్షించుకోవచ్చని ఆయన చెప్పారు.

శ్వేత డైరెక్టర్ ప్రశాంతి శ్వేత కార్యక్రమాల గురించి వివరించారు. ఈ సందర్భంగా జీవన శైలి రుగ్మతలపై ముద్రించిన పాకెట్ పుస్తకాన్ని వీరు ఆవిష్కరించారు. అత్యధిక షుగర్ లెవల్స్ తో బాధపడుతున్న ఉద్యోగులకు కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అధికారులు ,ఉద్యోగులు పాల్గొన్నారు.

# రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి..

**ఆదాని ఆస్తులను జప్తు చేసి జాతీయం చేయాలి.....**

**సిపిఐ కమలాపురం నియోజవర్గ సహాయ కార్యదర్శి కొమ్మద్ది ఈశ్వరయ్య**

**కమలాపురం**

ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని, మన రాష్ట్రం పట్ల మోడీ సర్కార్ చిన్నచూపు చూస్తుందని, రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ప్యాకేజీ తక్షణమే కేటాయించాలని సిపిఐ కమలాపురం నియోజకవర్గ సహాయ కార్యదర్శి కొమ్మది ఈశ్వరయ్య కోరారు. శనివారం వీరపు నాయునిపల్లెలో ఆయన మాట్లాడుతూ దేశ సంపాదన మోడీ అంబానీ ఆదానిలకు దోచిపెడుతున్నాడని విమర్శించాడు. దేశవ్యాప్తంగా ఉన్న ఆదాని ఆస్తులను జప్తు చేసి జాతీయం చేయాలని కోరారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని అందులో రాయలసీమ ప్రాంతానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీకి ప్రత్యేక హోదా కేటాయించాలని కోరారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ గురించి బడ్జెట్లో ఎక్కడ చర్చించలేదని, అలాగే కడప బెంగళూరు రైల్వే మార్గానికి కూడా నిధులు కేటాయించడం లేదని అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఈ బడ్జెట్ లో భారీగా నిధులను తగ్గించడం దుర్మార్గమన్నారు.రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేసే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తే భవిష్యత్తులో పతనం కావడం ఖాయమని హెచ్చరించారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను నివసిస్తూ రాష్ట్రంలో ఆందోళన కార్యక్రమం లు నిర్వహిస్తున్నామన్నారు.

# లిక్కర్ స్కాంలో వైకాపా నేతలు

**విజయవాడ**

దేశంలో ఏ స్కామ్ బయటపడ్డా అందులో ఏపీ మూలాలు బయటపడుతున్నాయని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ ఆరోపించారు. శనివారం నాడు ఆ మె మీడియాతో మాట్లాడారు. వైసీపీ నేతలు డిల్లీ లిక్కర్ స్కాంలో ఇరుక్కుని డిల్లీ నడివీధుల్లో రాష్ట్ర ప్రతిష్టను మంటగలిపారు. డిల్లీ లిక్కర్ స్కాంపై వైసీపీ నేతల మౌనానికి అర్థం ఏంటి? రోజా ఎందుకు నోరు మెదపటం లేదు? ఈ స్కాంలో ఏ5 విజయసాయిరెడ్డి అల్లుడు శరత్ శంద్రారెడ్డి జగతి పబ్లికేషన్స్ లో రూ. 70 కోట్ల పెట్టుబడి పెట్టినట్టు సీబీఐ చెబుతోంది. రాష్ట్రంలో మద్యం అమ్మకాలు, డిస్టలరీ నుంచి కమీషన్ల ద్వారా మూడున్నరేళ్లలో రూ. 31 వేల కోట్లు తాడేపల్లి ప్యాలెస్ కి చేరాయని అన్నారు. ఈ డబ్బును డిల్లీ లిక్కర్ స్కాం లో పెట్టుబడులుగా పెట్టారు. తాడేపల్లి ప్యాలెస్ కి డిల్లీ లిక్కర్ స్కాం ఉన్న గండికోట రహస్యం ఏంటో తేలాలని ఆమె అన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికులకు, ఉద్యోగ భద్రత కల్పించాలి

**కామనురు శ్రీనువాసులురెడ్డి**

**కడప**



కడప నగరంలోని యూటీఎఫ్ కార్యాలయంలో గ్రామపంచాయితీ కార్మికులకు, సమస్యలపై జిల్లా సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు .తిరూపాలయ్య అధ్యక్షత వహించినారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు.శ్రీనువాసులురెడ్డి హాజారే మాట్లాడుతూప్రభుత్వం ఇచ్చిన జారీచేసిన 132, 680 జిఓలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 159 ప్రకారం 2023 జనవరి 1 వ తేదీ నుండి అమల్లోకి తెచ్చింది. ఈ కొత్త హాజరు విధానం ద్వారా ఎవరి సెల్ఫోన్లో వారే స్వయంగా ప్రభుత్వం నిర్ణయించిన ప్రదేశంలో నిలబడి ఫోటో తీసి ప్రభుత్వ యాప్కు హాజరు పంపించాలి. మన గ్రామపంచాయితీ కార్మికుల్లో అత్యధిక మంది అసలే చదువు రానివారు. అందులోనూ అత్యధిక మందికి సొంత స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా ప్రభుత్వం నిర్ణయించిన యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పంపించగల అనుభవం అసలే లేనివారు. అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకొని హాజరు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించటం కార్మికుల జీతాలకు ఉద్యోగాలకు ఎసరు పెట్టడమే. ప్రభుత్వం చెప్పినట్లుగా తన ఫోటో తాను తీసుకొని పంపించకపోతే తాను రోజంతా పని చేసిన వృధా కిందే లెక్క. ఎందుకంటే సక్రమంగా ఫోటో పంపకపోతే ఆ కార్మికుడికి హాజరు పడదు. హాజరు పడకపోతే జీతం కట్ అవుతుంది. వరుసగా 4 లేక 5 రోజులు హాజరు పడకపోతే 'పని దొంగ' కింద లెక్క గట్టి ఉద్యోగం ఊడబెరికే ప్రమాదం ఉంది. ఈ కొత్త విధానం పూర్తిగా అమలయితే పండగలు, ఇతర సెలవులు కూడా అమలు కావు. కార్మికులు బానిసల్లాగా పని చేయాల్సి ఉంటుంది. ఇంతటి ప్రమాదాన్ని తెచ్చి పెడుతున్న నూతన హాజరు విధానం గ్రామపంచాయితీ కార్మికులు, అందరికీ ఉరితాడు లాంటిదే. ఈ విధానాన్ని తక్షణమే రద్దుచేసి గ్రామపంచాయితీ కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నది.విధానాన్ని అమలు చేస్తానని చెప్పడం సిగ్గుచేటు. ఖండిస్తున్నది.132, 680 జిఓ లను తక్షణమే అమలు చెయ్యాలి. టెండర్ల విధానాన్ని రద్దు చెయ్యాలి.గ్రామపంచాయితీ కార్మికుల పోరాట ఫలితంగా నాటి ఉమ్మడి రాష్ట్రంలో 1999 లో జిఓ ఎంఎస్ నెం. 551ని నాటి ప్రభుత్వం జారీచేసింది. ఈ జిఓ లో పేర్కొన్న గుర్తింపు కార్డులు, కనీస వేతనం, పిఎఫ్, ఇఎస్ఐ పథకాలను పాలకులెందరు మారినా నేటికీ అమలు చెయ్యలేదు. కాని కార్మికులను వేదింపులకు గురిచేసే 'టెండర్ విధానం' మాత్రం పక్కాగా అమలు చెయ్యబడుతోంది. అంటే కేవలం గ్రామపంచాయితీ కార్మికులు, దళితులు, గిరిజనులు, బీసీలు, ఇతర అగ్ర వర్ణాలకు చెందిన పేదలు కావడం వల్లనే వివక్షకు గురౌతున్నారు.రాష్ట్ర విభజన అనంతరం కార్మికుల పోరాట ఫలితంగా 2019 లో కార్మికులకు గుర్తింపు కార్డులు, కనీస వేతనం, పిఎఫ్,ఇఎస్ఐ వంటి సౌకర్యాలను అమలు చెయ్యాలని తెలియజేస్తూ జిఓ ఎంఎస్ నెం. 132ను నాటి ప్రభుత్వం జారీచేసింది. అలాగే గతం నుండి పనిచేస్తున్న కార్మికులను టెండర్లతో సంబంధం లేకుండా విధుల్లో కొనసాగించాలని 2015లో హైకోర్టు ఇచ్చిన తీర్పు బుట్టదాకలు చేయబడ్డాయి.మన జీతాలకే గాక ఉద్యోగాలకు కూడా ఎసరు పెట్టే ప్రమాదం ఏర్పడింది. అందుకే ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. గ్రామపంచాయితీ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన జారీచేసిన 132, 680 జిఓలను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర కమిటీ కోరుతున్నది. అత్యధిక మందికి సొంత స్మార్ట్ ఫోన్లు లేవు. పైగా ప్రభుత్వం నిర్ణయించిన యాప్ ను డౌన్లోడ్ చేసుకొని పంపించగల అనుభవం అసలే లేనివారు. అటువంటి వారితో తమ ఫోటోలు తామే తీసుకొనిహాజరు పంపించాలని ప్రభుత్వం నిర్ణయించటం కార్మికుల జీతాలకు ఉద్యోగాలకు ఎసరు పెట్టడమే. గ్రామపంచాయితీ కార్మికులు,లారా! ఏపి ఎస్ఆర్ఎస్ విధానంద్వారా జీతాలకు, ఉద్యోగాలకు రాబోతున్న ప్రమాదాన్ని తిప్పి కొట్టాలి. గుర్తింపు కార్డులు, కనీసవేతనం, పిఎఫ్, ఇఎస్ఐ తదితర పథకాల అమలు కై ప్రభుత్వం జారీ చేసిన 132, 680. జిఓలు మరియు టెండర్లు లేకుండా ఉద్యోగాల్లో కొనసాగించాలని హైకోర్టు ఇచ్చిన తీర్పులు అమలు పట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉదాసీన వైఖరిని ఎదుర్కొని హామీలు అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా రాజీలేని పోరాటానికి గ్రామపంచాయితీ కార్మికులు, అందరూ సంసిద్ధం కావాలని . రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన పోరాటాలను ఉధృతం చేయటంతోపాటు ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి గ్రామపంచాయితీ కార్మికులు, లందరూ సన్నద్ధం కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం..ఈ కార్యక్రమంలో జె. కిరణ్,శివ,వెంకటేష్,బాలయ్య, కొండయ్య,శారదమ్మ, అశ్వత, మేరీ, చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవిరైన పోడు ఆశలు

## పెద్దపల్లి జిల్లాలో నలుగురే అర్హులు

పెద్దపల్లి



జిల్లాలో పోడు భూముల జాబితా కొలిక్కి వచ్చింది గిరిజన అటవీ శాఖలు రూపొందించిన ఆర్ ఓ ఎఫ్ ఆర్, అగ్రిడ్ ప్రో, ప్రాసిట్ అనే మూడు యాప్ ల సహాయంతో అర్హులను తేల్చారు.జిల్లాలో 10 మండలాల్లోని 52 గ్రామపంచాయతీల్లో మొత్తం 8163 ఎకరాల్లోని 4596 దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఉపగ్రహ చిత్రాలతో సాగులోని భూములను గుర్తించారు. జిల్లాలో అత్యధికంగా అనర్హులే ఉండగా కేవలం నలుగురినే లబ్ధిదారులుగా నిర్ధారించారు. సబ్ డివిజన్, జిల్లా స్థాయి కమిటీ ఆమోదముద్ర వేసి ప్రభుత్వానికి నివేదించారు. ఈ నెలలో పట్టాలు పంపిణీ చేస్తామని ప్రభుత్వం భావిస్తోంది. దరఖాస్తుల పరిశీలనలో ఆంక్షలు విధించి అర్హత ఉన్నా తిరస్కరించినట్లు పలువురు ఆరోపిస్తున్నారు.

**సాంకేతిక విధానంతో..**

క్షేత్ర స్థాయిలో సేకరించిన జాబితాను గ్రామ స్థాయిలో ఆర్ఓఎఫ్ఆర్ కమిటీలు అర్హత లేనివాటిని తిరస్కరించారు. ఆయా జాబితాపై సబ్ డివిజన్ కమిటీ(రేంజర్, ఆర్డీవో, ఇతర అధికారులు) పునఃపరిశీలించారు. జిల్లా కమిటీ నిర్ణయం మేరకు జిల్లాలో కేవలం నలుగురు గిరిజనులు సాగులో ఉన్నట్లు జాబితా సిద్ధం చేశారు. వీరికి 1.39 ఎకరాల భూమిని పంపిణీ చేయనున్నారు. చాలా చోట్ల మోకా సర్వే పారదర్శకంగా చేయలేదని ప్రజావాణిలో ఫిర్యాదులు చేస్తున్నారు. శాస్త్రీయ ఆధారాలతో లబ్ధిదారులను గుర్తించడంతో ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు. పోడు భూములను కాజేయాలనే దళారుల పన్నాగం ఫలించలేదు. సాంకేతికత విధానం చెక్ పడింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు నలుగురు పట్టాహక్కులు పొందనున్నారు.

# ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఎస్సి సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గురుకుల విద్యాలయాల్లో విద్యానభ్యసించిన వారిలో పలువురికి హైదరాబాద్ బంజారాహిల్స్ లోని మంత్రుల నివాస ప్రాంగణంలో శనివారం నాడు మంత్రి కొప్పుల ఈశ్వర్ కారుణ్య ఉద్యోగ నియమక పత్రాలను అందచేశారు. ఎక్కడ మారుమూల ప్రాంతాల్లో జన్మించి చదువుకు దూరమవుతున్నమానుకునే వారిలో అలాంటి అపోహలు తొలగించాలన్న మంచి లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిషత్మాకంగా గురుకుల విద్యా విధానం పక్కద్భందిగా అమలు చేస్తుందని చెప్పారు.అన్ని వసతులు, పోషకారం అందిస్తున్న ప్రభుత్వం..కార్పొరేట్ స్థాయి విద్యాబోధన అందిస్తుందని ఈ సందర్భంగా మంత్రి కొప్పుల ఈశ్వర్ చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విలువలతో కూడిన విద్యను అందించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గురుకుల పాఠశాలల వ్యవస్థను మరింత బలోపేతం చేశారని చెప్పారు. ఇందు లో భాగంగానే మైనార్టీల బాలికల కోసం రాష్ట్ర వ్యాప్తం గా 204 తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలను ప్రారంభించింది. బాల బాలికల కోసం విడివిడిగా



ప్రారంభమైన పాఠశాలలు..నేడు అనేక మందికి దారి దీపాలవుతున్నాయని చెప్పారు. విశాలమైన తరగతి గదులు, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయుల నిరంతర కృషి, తపనతో విద్యార్థినులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నారని.. ఇంతటి మంచి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆశించిన ఫలితాలు రావడంతో గురుకుల పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు కూడ ఆసక్తి చూపపదం అభినందనీయమని మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కారుణ్య నియామక పత్రాలు పొందిన వారంతాతమ తమ విధులు సక్రమంగా నిర్వహించు కోవాలని గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి రోనాల్డ్ రోస్ సూచించారు. రెగ్యులర్ నియామకాలు ఆలస్యం అవుతున్న.. గురుకులాల్లో చదువుకున్న వారికి అధిక ప్రాధాన్యత కల్పస్తున్నామని అయన చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఇంత చక్కని అవకాశంతో త్వరలోనే ప్రమోషన్స్ పొందే అవకాశం ఉంటుందని చెప్పారు.గురుకుల పాఠశాలలో విశాలమైన తరగతి గదులు, ఉపాధ్యాయుల నిరంతరం కృషితో విద్యార్థినులను ఉత్తములుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రభుత్వ స్ఫూర్తి, లక్ష్యాన్ని ప్రతి ఒక్కరికి తెలియ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉంటుందన్నారు.గురుకుల విద్యాసంస్థల్లో చదువుకున్న తమను ప్రభుత్వం నియామాకల్లో అవకాశం కల్పించి నందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, సంక్షేమ శాఖా మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు.నియామక పత్రాలు పొందిన వారితో మంత్రి కొప్పుల ఈశ్వర్, రోనాల్డ్ రోస్. అదనపు కార్యదర్శి హన్మంత్ నాయక్, గురుకుల విద్య సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి యం వి రామచంద్రారెడ్డిని అరెస్టు చేయాలి

**బద్వేలు**

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించి లంచ్ బాక్సులను విలువచేసిన నాగార్జున మోడల్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలిఅధికార పార్టీకి వత్తాసు పలుకుతున్న సీఐ ఉలసయ్యను విధులనుంచి తప్పించాలిసిపిఐ నాయకుల ఆందోళనతోలంచ్ బాక్సులు నిలువ చేసిన రూమును సీజ్ చేసిన రెవెన్యూ సిబ్బంది జిల్లాలో ఎన్నికల కోడ్ ను అమలు చేయని జిల్లా యంత్రాంగంగాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి.ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా రాయలసీమ పశ్చిమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ వైసీపీ అభ్యర్థి యం.వి రామచంద్ర రెడ్డి ఓటర్లకు లంచ్ బాక్స్ లు పంపిణీ చేయడంపై తక్షణం అరెస్టు చేసి విచారణ జరిపించాలని, నిభందనలు ఉల్లంఘించిన నాగార్జున మోడల్ స్కూల్ గుర్తింపును రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రామరాజుపల్లి వద్ద నాగార్జున మోడల్ స్కూల్లో లంచ్ బాక్స్ లను డంపు చేసి పంపిణీకి తరలిస్తుండగా సమాచారం అందుకున్న సిపిఐ నగర కార్యదర్శి ఎన్ వెంకట శివ నేతృత్వంలో స్కూల్ వద్దకు చేరుకొని లంచ్ బాక్సులను నిలువజేసిన రూము వద్ద బైటాయించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు, మీడియాకు సమాచారం అందించడంతో వెంటనే మీడియా రావడంతో స్కూలు సిబ్బంది ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి పంపిణీ చేసేందుకు లంచ్ బాక్స్ లను తమ స్కూల్లో నిలువ చేసుకోమన్నట్లు చెబుతూ వచ్చారన్నారు. వెంటనే రూమ్ సీజ్ చేసి ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించిన ఎమ్మెల్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డిని అరెస్టు చేయాలని, స్కూల్ గుర్తింపు రద్దు చేయడంతో పాటు యాజమాన్యాన్ని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఆలస్యంగా పోలీసులు స్కూలు యాజమాన్యంతో మంతనాలు జరిపి న అనంతరం లంచ్ బాక్సులు తమ స్కూలు వేనని, విద్యార్థుల బర్తడేల కోసమని తెప్పించామని బుకాయించే ప్రయత్నాన్ని సిపిఐ నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. శుక్రవారం కడప ఉర్దూ పాఠశాలలో, గర్ల్స్ హైస్కూల్లో పంపిణీ చేస్తూ పట్టుబడిన లంచ్ బాక్స్ లకు, నాగార్జున మోడల్ స్కూల్లో నిలువ చేసిన లంచ్ బాక్స్ లకు సంబంధం ఉందని వైసిపి అభ్యర్థి రామచంద్రారెడ్డి పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన లంచ్ బాక్స్ లను సీజ్ చేసి చర్యలు తీసుకునేంతవరకు అక్కడి నుండి పోయేది లేదని బైఠాయించి ఆందోళనకు దిగారు. సీఐ ఉలసయ్య సిపిఐ నాయకులను అరెస్టు చేస్తానంటూ, లంచ్ బాక్సులు పంపిణీ చేస్తే కదా నేరం అవుతుంది, నిలువ చేస్తే నేరం ఎలా అవుతుందని చెప్పేందుకు యత్నించగా ఎన్నికల కోడ్ అమలులో ఉన్నప్పుడు భారీ సంఖ్యలో గిఫ్ట్ బాక్సులు డంపు చేయడం ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించడం కాదా అని ప్రశ్నించారు.

## వినరో భాగ్యము విష్ణు కథ" ఫిబ్రవరి 18 న విడుదల



'జీఏ2 పిక్చర్స్ లో యంగ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న "వినరో భాగ్యము విష్ణు కథ" ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 18 న గ్రాండ్ రిలీజ్

మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై తెరకెక్కుతోన్న సినిమా 'వినరో భాగ్యము విష్ణు కథ'. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాసు నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. భలే భలే మగాడివోయ్, గీత గోవిందం, టాక్సీవాలా, ప్రతిరోజూ పండగే, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ , 18 పేజెస్ లాంటి అద్భుతమైన చిత్రాల తర్వాత జిఏ 2 పిక్చర్స్ బ్యానర్లో వస్తున్న సినిమా "వినరో భాగ్యము విష్ణు కథ". యంగ్ హీరో కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న ఈ సినిమాలో కిరణ్ సరసన కశ్మీర పర్దేశీ నటిస్తోంది..తాజాగా సెన్సార్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకు సెన్సార్ వారు క్లీన్ ఙ/ం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 18న గ్రాండ్ గా రిలీజ్ చేస్తున్నారు. ..ఈ సందర్భంగా చిత్ర నిర్మాతలు మాట్లాడుతూ..ఇప్పటి వరకు కిరణ్ చేసింది తక్కువ చిత్రాలే అయినా తను సెలెక్టివ్ కథలను ఎంచుకొంటూ ఇప్పుడు బిజీ ఆర్టిస్టుగా మారిపోయాడు.

తను నటించిన "వినరో భాగ్యము విష్ణు కథ" సినిమా విషయానికి వస్తే తిరుమల తిరుపతి నేపథ్యంలో తెరకెక్కుతోన్న ఈ సినిమాతో మురళి కిషోర్ అబ్బురు దర్శకుడిగా తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు.

చైతన్ భరద్వాజ్ సంగీతం దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలోని పాటలన్నీ అద్భుతంగా వచ్చాయి.ఇదివరకే కిరణ్ కి "ఎస్.ఆర్ కల్యాణమండపం" సినిమాకి మంచి సాంగ్స్ రాసిన భాస్కర భట్ల ఈ సినిమాలో కూడా అదే స్థాయిలో పాటలను రచించారు.ఇదివరకే ఈ చిత్రం నుండి రిలీజైన "వాసవసుహాస" "బంగారం", పాటలతో పాటు మనసే మనసే తననే కలిసే అపుడే అపుడే తొలిప్రేమలోన పడిపోయా కదా తనతో నడిచే అడుగే మురిసే" అని స్టార్ట్ అయ్యే ఈ బ్రేకప్ సాంగ్ లోని "తట్టుకోవడం కాదే పిల్ల నావల్లా వయ్యారి, గుక్కపట్టి ఏడుస్తుందే నా ప్రాణం నీవల్లా" వంటి పాటలకు ప్రేక్షకులనుండి ఊహించ లేనటువంటి ట్రెమండస్ రెస్పాన్స్ లభిస్తుంది. కిరణ్ కు ఈ సినిమా కూడా ఖచ్చితంగా హ్యాట్రిక్ హిట్ ఇస్తుంది. తాజాగా ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుంది.ఈ సినిమాకు సెన్సార్ వారు క్లీన్ ఙ/ం సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. ఫ్యామిలీ అంతా కూర్చొని చూసే విధంగా తెరకెక్కిన ఈ సినిమాను ఫిబ్రవరి 18 న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నాము. మా సినిమాను ప్రేక్షకులందరూ ఆదరించి ఆశీర్వదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము అన్నారు.




## మెగాస్టార్ చిరంజీవి మెగా మాసివ్ మూవీ 'భోళా శంకర్' సెట్‌ని సందర్శించిన దర్శకేంద్రుడు కె రాఘవేంద్రరావు




మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ ల మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ "భోళా శంకర్" షూటింగ్ శర వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన మాసీవ్ కోల్‌కతా సెట్‌లో ఈ సినిమా పాట చిత్రీకరణ జరుగుతోంది. చిరంజీవి, కీర్తి సురేష్, మరికొందరు నటీనటులు, 200 మంది డ్యాన్సర్లు పాల్గొంటున్న ఈ పాట చిత్రీకరణ భారీ ఎత్తున జరుగుతోంది. ఈ పాటకు కొరియోగ్రఫీని శేఖర్ మాస్టర్ చేస్తుండగా, మహతి స్వర సాగర్ సంగీతం అందిస్తున్నాడు.

లెజెండరీ ఫిల్మ్ మేకర్ కె రాఘవేంద్రరావు సినిమా సెట్‌ని సందర్శించి టీమ్‌తో సరదాగా గడిపారు. మెగాస్టార్ చిరంజీవి బ్లాక్‌బస్టర్ 'చూడాలని వుంది' లోని సూపర్‌హిట్ పాటను చిత్రీకరించినప్పుడు కోల్‌కతా సెట్‌ను సందర్శించిన జ్ఞాపకాలను ఆయన గుర్తు చేసుకున్నారు. కోల్‌కతా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న భోళా శంకర్ చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అవుతుందని టీంకు బెస్ట్ విశేష్ అందించారు.మెగాస్టార్ చిరంజీవితో జగదేకవీరుడు అతిలోకసుందరి, రౌడీ అల్లుడు, ఘరానా మొగుడు మొదలైన అనేక బ్లాక్‌బస్టర్‌లను రూపొందించిన రాఘవేంద్రరావు.. వాల్తేరు వీరయ్య విజయంపై మెగాస్టార్‌ను అభినందించడానికి భోళా శంకర్ సెట్‌కి వచ్చారు. సెట్‌లో అద్భుతమైన వైబ్స్ చూసిన రాఘవేంద్రరావు మాట్లాడుతూ ప్రస్తుతం చిత్రీకరిస్తున్న పాట రామ్మ చిలకమ్మ లాగా చార్ట్‌బస్టర్ అవుతుందని, భోళా శంకర్ సినిమా 'చూడాలని వుంది' లాంటి బ్లాక్ బస్టర్ అవుతుందని అన్నారు.

భోళా శంకర్ కోర్ టీమ్‌తో కె రాఘవేంద్రరావు ఫోటోని మేకర్స్ షేర్ చేశారు. చిరంజీవి, కీర్తి సురేష్ సంప్రదాయ దుస్తుల్లో కనిపిస్తున్నారు. మెహర్ రమేష్ చిరంజీవిని స్టైలిష్, ఇంకా మాస్ క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్న ఈ సినిమాలో డాజ్లింగ్ బ్యూటీ తమన్నా కథానాయికగా నటిస్తోంది. కీర్తి సురేష్ చిరంజీవి సిస్టర్ గా కనిపించనుంది.

క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. మహతి స్వర సాగర్ సంగీతం అందించగా, డడ్లీ డీవోపీగా పని చేస్తున్నారు. సత్యానంద్ కథ పర్యవేక్షణ చేయగా తిరుపతి మామిడాల డైలాగ్స్ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్ గా, ఎఎస్ ప్రకాష్ ప్రొడక్షన్ డిజైనర్ గా పని చేస్తున్నారు. కిషోర్ గరికిపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాత.

తారాగణం: చిరంజీవి, తమన్నా, కీర్తి సురేష్, రఘుబాబు, రావు రమేష్, మురళీ శర్మ, రవిశంకర్, వెన్నెల కిషోర్, తులసి, ప్రగతి, శ్రీ ముఖి, బిత్తిరి సత్తి, సత్య, గెటప్ శ్రీను, రష్మీ గౌతమ్, ఉత్తేజ్, ప్రభాస్ శీను




Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950